# నేటిధాత్రి

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్



బుధవారం | 10-04-2024 | సంపుటి : 20 | సంచిక : 11 | పేజీలు : 8 | రూ॥ 6.00


## చిత్రపురిలో చిత్రవిచిత్ర దోపిడీ విన్యాసాలు - ఎపిసోడ్-1

# చిత్రపురిలో సినీ పె(గ)ద్దలు?






చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

▸▸నలభై ఏళ్లుగా కొనసాగుతున్న సంక్షోభం.

▸▸జరుగుతున్న తతంగంపై రేవంత్ సర్కార్ దృష్టి.

▸▸250కి పైగా జరిగిన ఇండ్ల నిర్మాణం. ▸▸రోహౌజ్ ల కూల్చివేతకు ప్రభుత్వ నిర్ణయం.

▸▸గత ప్రభుత్వ పెద్దల ఘన కార్యం. ▸▸ప్రభుత్వ జీవోల ఉల్లంఘన.

▸▸కార్మికులకు చెందాల్సిన భూమిలో నిర్మాతలకు భాగం.

▸▸కార్మికుల స్థలాలను వదలని అక్రమార్కులు. ▸▸తెలంగాణ కార్మికులకు అన్యాయం చేస్తున్న అవకాశవాదులు.





▸▸సినీ పెద్దల దోపిడీకి అరికట్టేందుకు చర్యలు. ▸▸త్వరలో కార్మికులకు అందనున్న శుభవార్తలు.

▸▸కార్మికుల స్థలాలు కొందరు నిర్మాతల వశం. ▸▸ఇప్పటికే నేల మట్టం కావాల్సిన కట్టడాలు. ▸▸మళ్ళీ రంగంలోకి సినీ పెద్దలు.

▸▸కూల్చివేతలకు అడ్డంకులు.-గత ప్రభుత్వ పెద్దల ఘన కార్యం. ▸▸దొడ్డిదారిన దూరిన నిర్మాతల సంఘం. ▸▸చితికిపోయిన కార్మికుల పాలిట శాపం.

▸▸యధేచ్ఛగా నిర్మాతలు ఆక్రమణ. ▸▸ఇప్పటికే వాటిపై సమీక్షలు.

హైదరాబాద్,నేటిధాత్రి: వాళ్లు సినీపెద్దలు. పేద సినీ కార్మికుల భూమిపై వాలిన గద్దలు! సామాజిక సమస్యలపై సినిమా తీస్తారు.



6 లో

# నేటిధాత్రి

నిష్పక్షపాత వార్తల నిజరూపం

CIRCULATED AT : TELANGANA and ANDHRAPRADESH STATES



20 YEARS ANNIVERSARY నేటిధాత్రి

## 20 ఏళ్ల వసంతం

మన నేటిధాత్రి వార్త దినపత్రిక అక్షర ప్రయాణం మొదలు పెట్టి 19 ఏళ్లు పూర్తి చేసుకొని 20 వసంతంలో అడుగిడిన శుభ సందర్భాన పాఠకులకు,ప్రకటన కర్తలకు, శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు మీ ఆదరాభిమానాలు ఇలాగే కొనసాగాలని కోరుకుంటూ...మీ కట్టా రాఘవేంద్రరావు-ఎడిటర్



Wednesday | 10-04-2024 | Vol: 20 | Issue: 10 | Pages : 8 | Rs 6.00


# Justice is Required For Poor Cine Workers From Land Grabbers

# Some Producers 'Eye' on Lands of Film Workers

## Reluctant To Leave The Lands






Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

## Revanth Government keep Its 'Eye' On These Irregularities





- Opportunistic leaders causing injustice to Telangana film workers
- Producers occupied lands violating the Government G.Os
- 250 house constructions completed
- Government decision to dismantle the row houses
- Film industry elders again enter into field
- Creating obstacles to dismantle works
- Entry of Producers union through backyard
- Some house sights of Telangana film workers occupied by some film producers.
- Reviewing the situation
- Crisis has been continuing since 40years
- Taking steps to stop the illegal occupations
- Film workers will receive good news soon?



8

# తిరుమలలో వైభవంగా ఉగాది ఆస్థాన వేడుకలు






తిరుమలలో శ్రీక్రోధినామ సంవత్సర ఉగాది ఆస్థానాన్ని టీటీడీ మంగళవారం శాస్త్రోక్తంగా నిర్వహించింది. ఉత్సవమూర్తులకు అర్చకులు పట్టు వస్త్రాలు సమర్పించారు. తెల్లవారుజామున మూడు గంటలకు సుప్రభాతం నిర్వహించాక శుద్ధి నిర్వహించారు. ఉదయం ఆరు గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామికి, విష్వక్సేనుల వారికి విశేష సమర్పణ చేశారు.
శ్రీవారి మూలవిరాట్టు, ఉత్సవమూర్తులకు అర్చకులు పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం వేద పండితులు పంచాగ శ్రవణం చేశారు. ఇవాళ రద్దు చేసిన ఆర్జిత సేవలు రేపటి నుంచి పునరు ద్ధరిం చనున్నారు. కాగా, శ్రీవారి ఆలయంలో ఈ నెల 21 నుంచి 23వ తేదీ వరకు సాలకట్ల వసంతోత్సవాలు వైభవంగా జరగనున్నాయి.







## ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకొని "శ్రీవారి సేవలో " "నేటిధాత్రి" ఎడిటర్ శ్రీమతి శ్రీ కట్టా సంధ్యా రాఘవేంద్రరావు కుటుంబ సభ్యులు














## తెలుగు ప్రజలందరికీ ఉగాది శుభాకాంక్షలు : కేటీఆర్

**హైదరాబాద్,నేటిధాత్రి:**
బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్.. ప్రపంచంలోని తెలుగు ప్రజలందరికీ శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ఉగాది వేడుకల్లో కేటీఆర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. రాజకీయాలు ఎప్పుడూ ఉంటాయి. పండుగపూట రాజకీయాలు మాట్లాడకూడదు. ఈ సంవత్సరం అందరికీ మంచి జరగాలి. మతకల్లోలాలు లేకుండా ప్రజలందరూ శాంతియుతంగా ఉండాలి. వ్యవసాయం బాగుండాలి. వాతావరణ అనుకూల పరిస్థితులు రావాలని కేటీఆర్ ఆకాంక్షించారు.




## నా వ్యక్తిగత ప్రతిష్టను దిగజార్చారు

### లిక్కర్ కేసులో నేను బాధితురాలిని : ఎమ్మెల్సీ కవిత

**న్యూఢిల్లీ ,నేటిధాత్రి:**
మనీలాండరింగ్ కేసులో అరెస్టు అయి తీహార్ జైల్లో జ్యుడిషియల్ కస్టడీలో ఉన్న బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత నాలుగు పేజీల లేఖ విడుదల చేశారు. నేటితో జ్యుడిషియల్ కస్టడీ ముగియడంతో కవితను కోర్టులో హాజరుపరిచారు. మళ్లీ రెండు వారాల పాటు కవితకు జ్యుడిషియల్ కస్టడీ పొడిగించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడేందుకు జడ్జి అనుమతించలేదు.
కోర్టులో మాట్లాడేందుకు జడ్జి అనుమతించకపోవడంతో ఎమ్మెల్సీ కవిత నాలుగు పేజీల లేఖను విడుదల చేశారు. లిక్కర్ కేసుతో నాకు ఎలాంటి సంబంధం లేదు. నేను తప్పు చేశాననడానికి ఆధారాల్లేవు. రెండున్నరేళ్ల విచారణలో ఎలాంటి ఆధారాలు లభించలేదు. వేరే వ్యక్తుల స్టేట్‌మెంట్‌తో నన్ను అరెస్టు చేశారు. నేను ఎలాంటి ఆర్థిక లబ్ది పొందలేదు. ఈ వ్యవహారంలో నేను బాధితురాలిని. రెండేళ్ల నుంచి కేసు విచారణ ఎటు తేలడం లేదు. సీబీఐ, ఈడీ ఇన్వెస్టిగేషన్ కన్నా మీడియా విచారణ ఎక్కువగా జరుగుతుంది. వ్యక్తిగతంగా, రాజకీయంగా నా ప్రతిష్టను దిగజార్చారు. నా మొబైల్ నంబర్‌ను అన్ని ఛానల్స్‌లో వేసి, నా ప్రైవసీకి భంగం కలిగించారు అని కవిత పేర్కొన్నారు.
ఈడీ, సీబీఐ అడిగిన ప్రశ్నలన్నింటికీ సమాధానం చెప్పాను. ఇప్పటికే నాలుగు సార్లు విచారణకు హాజరయ్యాను. బ్యాంకు వివరాలతో పాటు ఇతర బిజినెస్ వివరాలను కూడా ఇచ్చాను. గత రెండున్నరేండ్ల నుంచి విచారణ పేరుతో మానసికంగా వేధింపులకు గురి చేస్తున్నారు. ఇవాళ ఈడీ, సీబీఐ కేసులను పరిశీలిస్తే.. ఒక 95 శాతం కేసులు ప్రతిపక్ష పార్టీలపైనే ఉన్నాయి. బీజేపీలో చేరిన వెంటనే కేసుల విచారణ ఆగిపోతుంది. పార్లమెంట్ సాక్షిగా విపక్ష నేతలను ఉద్దేశించి నోరు మూసుకోకపోతే ఈడీని పంపుతామని బీజేపీ నేతలన్నారు. ఇలా బీజేపీ నాయకులు బెదిరింపులకు పాల్పడుతున్నారు. ఈ కేసులో విచారణకు సహకరించేందుకు సిద్ధంగా ఉన్నాను. నా కుమారుడి పరీక్షల దృష్ట్యా బెయిల్ ఇవ్వాలని మళ్లీ కోరుతున్నాను. ఎందుకంటే నా కుమారుడి బోర్డు ఎగ్జామ్స్‌పై ప్రతికూల ప్రభావం పడొద్దనే ఉద్దేశంతో, ఈ సమయంలో తనతో నేను ఉండాలి. కాబట్టి బెయిల్ ఇవ్వాలని కోరుతున్నానని కవిత లేఖలో పేర్కొన్నారు.

## శ్రీశైలం ఆలయానికి పోటెత్తిన భక్తులు



**శ్రీశైలం,నేటిధాత్రి:**
ఉగాదిపర్వదినం సందర్భంగా శ్రీశైలం మల్లన్న దర్శనానికి భక్తులు పోటెత్తారు. మల్లన్న, భ్రమరాంబికా దేవిలను దర్శించుకునేందుకు తెలుగు రాష్ట్రాలతో పాటు కర్నాటకు చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తెల్లవారు జామునుంచే ఆలయాల్లో పూజలు చేశారు.
భక్తుల రద్దీ దృష్ట్యా అలంకార దర్శనానికి మాత్రమే భక్తులను అనుతిస్తున్నారు. కాగా, మల్లన్న దర్శనానికి నాలుగు గంటల సమయం పడుతున్నది. భక్తుల రద్దీతో శ్రీశైలంలోని పురవీధులు కిటకిటలాడుతున్నాయి. శివ నామస్మరణతో శ్రీశైల గిరులు మార్మోగిపోతున్నాయి.

నేటిధాత్రి
జిల్లాల అనుబంధం
10-04-2024 బుధవారం

# కరీంనగర్‌లో ముగ్గురు దోపిడీ దొంగల అరెస్ట్



**కరీంనగర్, నేటిధాత్రి :** కరీంనగర్‌లో దొంగతనాలకు పాల్పడిన ముగ్గురిని పోలీసులు అరెస్టు చేశారు. వారి నుంచి 73 వేల నగదు, ఒక లెనో వో లాప్ టాప్‌తో పాటు 20 తులాల వెండి పట్టీలు స్వాధీనం చేసుకున్నారు. ముగ్గురిని రిమాండ్ కు తరలించినట్లు కరీంనగర్ టౌన్ ఏసిపి నరేందర్ ప్రకటించారు.

# మోటార్ల దొంగను పట్టుకున్న పోలీసులు

**– పోత్కపల్లి పోలీసులను అభినందించిన ఏసిపి గజ్జి కృష్ణ**



**ఓదెల (పెద్దపల్లి జిల్లా), నేటిధాత్రి:** ఓదెల, కాల్వ శ్రీరాంపూర్ మండలాల్లోని రైతుల వ్యవసాయ మోటర్లు దొంగిలిస్తూ అమ్మి సొమ్ము చేసుకుంటూ తప్పించుకు తిరుగుతున్న దొంగను పట్టుకున్న పొత్కపల్లి పోలీసులను సుల్తానాబాద్ పోలీస్ స్టేషన్లో సోమవారం ఏసీపీ గజ్జి కృష్ణ ఆధ్వర్యంలో పోలీసు బృందం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశం లో వివరాలు వెల్లడించారు. పొత్కపల్లి పోలీసులు గుంపుల వంతెన వద్ద వాహనాల తనిఖీ చేస్తుండగా అనుమానాస్పదంగా పోలీసులు కళ్లు కప్పి తప్పించు కునే ప్రయత్నంలో పట్టుకొని కూపి లాగగా కాల్వ శ్రీరాంపూర్ మండలం మీర్జంపేట్ కొత్తపల్లి వాసి గోపు సంపత్ (50) సాగునీటి కోసం రైతులు కాల్వ మరియు మానేరులో పెట్టిన మోటర్లను రాత్రి వేళలో దొంగిలిస్తూ ఎక్సెల్ బండిపై తరలిస్తూ అమ్ముకునేవాడని,ఇతనిపై కాల్వ శ్రీరాంపూర్ పోలీస్ స్టేషన్లో సస్పెక్ట్ షీటు ఉండగా పోలీసుల బృందం చాకచక్యంతో వ్యవహరించి అతనిని పట్టుకొని 20 మోటార్ల రికవరీ చేసినట్లు వెల్లడించారు.మోటార్ల దొంగగా అవతారమెత్తిన గోపు సంపత్ గతంలో పలుమార్లు జైలుకెళ్లి వచ్చినట్లు వెల్లడించారు. ఈ కేసులో నిందితుడిని పట్టుకోవడంలో ప్రతిభ కనబరిచిన పోత్కపల్లి పోలీస్ సిబ్బందిని అభినందించి రివార్డు అందించారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ సీఐ జి సుబ్బారెడ్డి,పోత్కపల్లి ఎస్సై అశోక్ రెడ్డి,కాల్వ శ్రీరాంపూర్ ఎస్సై ఓంకార్ యాదవ్, సుల్తానాబాద్ ఎస్సై శ్రావణ్ కుమార్, సిబ్బంది తిరుపతి, రత్నాకర్, సుధాకర్, రాజేందర్, శ్రీనాథ్, శ్రావణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా రాంజీ గోండు వర్ధంతి

- చరిత్ర వక్రీకరిస్తున్న బీజేపీ.
- టీఏజీఎస్ జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్.



**మహా ముత్తారం, నేటిధాత్రి :** తమ ఓట్ల స్వార్ధ ప్రయోజనాల కోసం బ్రిటీషర్స్ కు వ్యతిరేకంగా రాంచీగౌడ్ చేసిన పోరాటాన్ని నిజాము ముస్లింలకు వ్యతిరేకంగా చేసిన పోరాటంగా చిత్రీకరించడం బిజెపి చేస్తుందని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ అన్నారు.మహా ముత్తారం మండల కేంద్రంలోని పోలంపల్లిలో తొలి స్వాతంత్ర సమరయోధుడు రాంజీ గోండు 164వ వర్ధంతి నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగా మాట్లాడుతూ భారత దేశ స్వాతంత్ర్యం కోసం – బ్రిటిష్ సామ్రాజ్య వాదంతో పోరాటాలు చేసి బ్రిటిష్ సైన్యంకు నిర్మల్ లోని గొలుసు కట్టు చెరువుల నీళ్ల త్రాగించి ముప్పు తిప్పాలు పెట్టిన వీరుడు రాంజీ.గోండుల స్వయం పరిపాలనకోసం ,ఆదివాసీ లపైన బ్రిటిషర్ల అత్యాచారాల కు వ్యతిరేకం గా గొప్ప పోరాటం చేసిన వీరుడు రాంజీ అని అన్నారు. రాంజీ మరియు తాంతీయ తోపే అనుచరులైన రోహిల్లాల తో కలసి రెండు సార్లు బ్రిటిషర్ల ను అప్పట్లో అత్యాధునిక ఆయుధాలు కల్గిన బ్రిటిష్ సైన్యంను ఓడించారు. నిర్మల్లో వున్నా ఆడవులు కొండాలను ఆసరా చేసుకొని రాంజి బ్రిటిష్ సైన్యం ను ఓడించ గలాడు . అప్పటి నిర్మల్ కలెక్టర్ మరియు బ్రిటిష్ సైన్యం రాంజీ గోండ్‌తో ముఖా ముఖిగా తలపడి ఓడించడం, అంతం చేయడం సాధ్యం కాదు అని భా వించి, రాంజి తన 1000 మంది అనుచరులతో ప్రస్తుత సోన్ ప్రాంతం లోని గోదావరి నది పక్కన నిద్రిస్తున్న సమయంలో ఒక్క ద్రోహి ఇచ్చిన సమాచారంతో దొంగ చాటుగా బ్రిటిష్ సైన్యం పట్టుకోని, ప్రస్తుత నిర్మల్ లోని ఎల్లపెల్లి,ఖురాన్ పేట్ మధ్యలో గల ప్రాంతంలో మర్రి చెట్టుకు రాంజీ గోండ్ తో సహా 1000 మంది ని ఉరితిసారు.రాంజీ గోండ్ గురించి అప్పటి ప్రభుత్వాల రికార్డులు పరిశీలన చేస్తే యివిషయాలు తెలుస్తాయి. కాని కొందరు ప్రస్తుత పాలక వర్గాలు, ప్రస్తుత బిజిపి కేంద్ర ప్రభుత్వం, బిజిపి పార్టీ ఈ చరిత్రను వక్రికరించి , తమ స్వార్ధ ఓట్ల రాజకీయల కోసం రాంజీ అమోఘ పోరాటం ను నిజాం (ముస్లిం)ల పైన గోండుల పోరాటం చేసాడు అని వక్రీకరించి ప్రచారం చేస్తున్నారు. ఈ ప్రచారం రాంజీ గోండ్ భారత స్వాతంత్ర్యం కోసం ఆదివాసిల ' స్వయం పాలన కోసం చేసిన వీరోచిత పోరాటంకు మసి పూసి , దానిని ఒక్క తెగ నాయకులు ఒక్క మతం పైన దాడి చేశారు అని చరిత్రను వక్రీకరించి, ఆదివాసీలను, సమాజంను పక్క తోవా పట్టించడం అవుతుంది.ఇది గోండుల పరి పాలన సామర్ధ్యం, వీరత్వానికి కళంకంగా వుంటుంది అని అన్నారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి పోలం చిన్న రాజేందర్ మరియు మల్లు రాజేందర్ గుండప్పు శ్రీను రమేషు పోలం తిరుపతి పోచయ్య సతీష్ శివ, గొంతు శంకరు లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

# ప్రజలకు శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు

**బీజేపీ భూపాలపల్లి అర్బన్ అధ్యక్షులు సామల మధుసూదన్**



**భూపాలపల్లి, నేటిధాత్రి :** భూపాలపల్లి మున్సిపాలిటీ పరిధిలోని రెండో వార్డ్ ఫకీర్ గడ్డ శ్రీ బాలాంజనేయ దేవస్థానంలో శ్రీ కోధి నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా దేవస్థానం పూజారి రమణాచార్యులు పంచాంగ శ్రవణం జరుపుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి భూపాలపల్లి అర్బన్ అధ్యక్షులు సామల మధుసూదన్ రెడ్డి కుటుంబంతో సహా పాల్గొన్నారు అనంతరం మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ ఈ నూతన సంవత్సరంలో దేశ ప్రజలందరూ ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో పిల్లాపాపలతో పాడిపంటలతో ఉండాలని అదేవిధంగా కార్మికులు వ్యాపారులు ఉద్యోగులు నిరుద్యోగులు, విద్యార్థులు తెలుగింటి ఆడపడుచులు దేశానికి అన్నం పెట్టే రైతన్నలు పత్రిక అండ్ మీడియా మిత్రులు పోలీస్ లు రాజకీయ నాయకులు అన్ని వర్గాల ప్రజలు అందరూ బాగుండాలని ఆ భగవంతున్ని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని మధుసూదన్ రెడ్డి అన్నారు ఈ కార్యక్రమంలో ఫకీర్ గడ్డ ఆకుదారవాడ కాకతీయ కాలనీ వాసులు పాల్గొన్నారు.

# ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**గణపురం, నేటిధాత్రి :** గణపురం మండల కేంద్రంలో ఇఫ్తార్ విందులో పాల్గొన్న మన భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు మైనార్టీ జిల్లా నాయకులు గణపురం మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు చోటేమియా మరియు కమిటీ సభ్యులు ముస్లిం సోదరుల ఆహ్వానం మేరకు గణపురం మండల కేంద్రంలోని చోటే మియా ఇంట్లో ఏర్పాటు చేసిన ఇఫ్తార్ విందుకు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రంజాన్ ముస్లింల పవిత్ర పండుగగా ఎంతో భక్తిశ్రద్ధలతో జరుపుకోవడం ఆనంద దాయకమని అన్నారు అంతే కాకుండా ఇఫ్తార్ విందు మతసామరస్యానికి ప్రతికగా నిలుస్తుందని అన్నారు. మన దేశం గొప్ప దేశమని లౌకిక దేశం కాబట్టి భారతదేశానికి అంత గొప్ప పేరు ఉన్నది. అన్ని మతాల ప్రజలు జీవించేది స్వేచ్ఛ వాయువును పీల్చేది ఒక్క భారతదేశంలో మాత్రమే హిందూ ముస్లిం సిక్కులు జైనులు మొదలగు మతాలవారు అన్నదమ్ముల వలె కలిసివుండి అన్ని మతాలు ఒకటేనని చాటి చెప్పే గొప్ప దేశం మనది కావున హిందూ ముస్లిం అనే విభేదాలు లేకుండా మనమంతా ఇలా పండగా జరుపుకోవటం చాలా సంతోషంగా ఉందన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముస్లిం సోదరులందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో జిల్లామరియు మండల వివిధ గ్రామాల నాయకులు కార్యకర్తలు ప్రజలుమీడియా మిత్రులు పాల్గొన్నారు.

# ఉగాది శుభాకాంక్షలు తెలియచేసిన మాజీ ఎమ్మెల్యే గండ్ర



**భూపాలపల్లి, నేటిధాత్రి :** తెలుగువారి నూతన సంవత్సరం ఉగాది పండుగ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి సతీమణి వరంగల్ జిల్లా ప్రజా పరిషత్ చైర్పర్సన్, బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి కుటుంబ సభ్యులతో కలిసి భూపాల పల్లి మంజూరునగర్ లోని శ్రీ వెంకటేశ్వర స్వామి దర్శించుకుని పూజలు నిర్వహించారు.

అనంతరం ఆలయ ప్రధాన అర్చకు లు శ్రీ తేజస్వరూప్ నిర్వహిస్తున్న శ్రీ క్రోధి నామ సంవత్సరం యొక్క పంచాంగ శ్రవణం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలకు,భక్త మహాజనులకు తెలుగు నూతన సంవత్సరం ఉగాది పండుగ శుభాకాంక్షలు తెలియచేస్తూ.. ప్రజలందరు శ్రీ వెంకటేశ్వర స్వామి దివ్యాశిస్సులతో సుఖ సంతోషాలతో, ఆయురారోగ్యాలతో,సకాలంలో వర్షాలు పడి మంచి పంటలు పండాలని, వ్యాపారాభివృద్ధికి బాగా జరగాలని కోరుకుంటూ..అందరికీ ఉగాది పండుగ శుభాకాంక్షలు ఈ కార్యక్రమంలో భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పద్మశాలి సంఘ భవనంలో ఉగాది వేడుకలు



**గొల్లపల్లి, నేటిధాత్రి:** శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగ సందర్భంగా గొల్లపల్లి మండల కేంద్రంలోని పద్మశాలి సంఘ భవనంలో మార్కండేయ స్వామి పూజల అనంతరం తీపి, కారం, వగరు, ఉప్పు, పులుపు, చేదు వంటి షడ్రుచులతో చేసిన ఉగాది పచ్చడిని సంఘ సభ్యులకు, ఇతరులకు అందించారు. ఈ సందర్భంగా సంఘ అధ్యక్షులు చౌటపల్లి తిరుపతి మాట్లాడుతూ నూతన సంవత్సరంలో పంటలు సమృద్ధిగా పండి ప్రజలందరూ ఆనందంగా, ఆయురారోగ్యాలతో సుఖ సంతోషాలతో అష్టైశ్వర్యాలతో పిల్లాపాపలతో ఆరోగ్యంగా ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి, కోశాధికారి అందే లక్ష్మణ్, అంకం లింబాద్రి, ఉపాధ్యక్షులు ఎనగందుల శంకర్, సహాయ కార్యదర్శి అంకం లక్ష్మీనారాయణ, గౌరవ అధ్యక్షులు గాజంగి సత్తయ్య, అంకం భూమయ్య, యువజన సంఘం అధ్యక్షులు అంకం రవి, గూడూరి రాజన్న, ధర్మపురి మల్లేశం సంఘ సభ్యులు యువజన సంఘ సభ్యులు పాల్గొన్నారు.

# ఏరియా ఆసుపత్రి లక్ష్మీ గణపతి ఆలయంలో ఉగాది వేడుకలు



**రామకృష్ణాపూర్, నేటిధాత్రి:** మందమర్రి ఏరియాలోని రామకృష్ణాపూర్ పట్టణంలో గల సింగరేణి ఏరియా ఆసుపత్రిలో కొలువైన శ్రీ లక్ష్మీ గణపతి ఆలయంలో ఉగాది వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఉగాది పర్వదినాన ఆలయంలో అభిషేకములు, పూజా కార్యక్రమాలు ఘనంగా నిర్వహించారు. ఉగాది పచ్చడి, బొబ్బట్లు, అరటి పండ్లు



భక్తులందరికీ అందజేశారు. ఈ కార్యక్రమంలో ఏరియా ఆసుపత్రి ఏసీఎంఓ డాక్టర్ ఉష రాణి, వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీనివాస్, కమిటీ మెంబర్ మేకల రాజయ్య, జమదగ్ని, బాబురావు, మాతంగి రాజయ్య, ఆలయ కమిటీ సభ్యులు, సావిత్రి, కాటం లక్ష్మి, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాకారుల అభ్యున్నతికి అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది

- ధర్మపురి నియోజకవర్గ క్రీడాకారులను ప్రోత్సహించెందుకు ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తాం.
- ప్రభుత్వ విప్ అడ్లూరీ లక్ష్మణ్ కుమార్



**జగిత్యాల, నేటిధాత్రి :** కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాకారుల అభ్యున్నతికి అన్ని రకాల చర్యలు తీసుకుంటుంది అని ధర్మపురి నియోజకవర్గ క్రీడాకారులను ప్రోత్సహించెందుకు ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తాం.ప్రభుత్వ విప్ అడ్లూరీ లక్ష్మణ్ కుమార్ అన్నారు , జగిత్యాల జిల్లాధర్మపురి పట్టణం కు చెందిన పవర్ లిఫ్టర్ విరంచి స్వప్నిక గతంలో పలు పోటీల్లో గెలుపొంది సుమారు 45 మెడల్స్ సాధించి వచ్చే నెల 5 వ తేదీన హాంకాంగ్‌లో జరగనున్న పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పాల్గొననుండగా వారికి ధర్మపురి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సంగణ బట్ల దినేష్,ఇందారపు కిరణ్ మరియు వారి మిత్ర బృందం ఆద్వర్యంలో 2 లక్షల రూపాయలు అదే విధంగా ప్రభుత్వ విప్ ధర్మపురి శాసన సభ్యులు అడ్లూరి లక్ష్మణ్ కుమార్ తరపున 50 వేల రూపాయలతో కలిపి మొత్తం 2.50 వేల రూపాయల,ఆర్థిక సహాయాన్ని స్వప్నికకు అందజేశారు.అంతకు ముందు ఉగాది సందర్భంగా ధర్మపురి శ్రీ లక్ష్మి నరసింహ స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ గారు మాట్లాడుతూ..ధర్మపురి పట్టణానికి చెందిన పవర్ లిఫ్టర్ విరంచి స్వప్నిక హాంకాంగ్ లో జరగనున్న పవర్ లిఫ్టింగ్ పోటీల్లో విజయం సాధించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నానని, హాంకాంగ్‌లో జరగనున్న పోటీల్లో స్వప్నిక పాల్గొనడానికి అవసరమైన ఆర్థిక సహాయాన్ని సంగనబట్ల దినేష్,మరియు ఇందారపు కిరణ్ వారి మిత్రబృందం తరపున 2 లక్షల రూపాయల సహాయాన్ని స్వప్నికకు అందజేసినందుకు చాలా సంతోషంగా ఉందని,భవిష్యత్తులో ప్రభుత్వం నుండి కూడా స్వప్నికకు అన్ని రకాల సహాయ సహకారాలు అందజేస్తామని, కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాకారుల అభ్యున్నతికి అన్ని రకాల చర్యలు తీసుకుంటుందని,ధర్మపురి నియోజకవర్గ క్రీడాకారులను ప్రోత్సహించెందుకు ప్రభుత్వం నుండి సహాయ సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా తెలిపారు.

ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సంగనబట్ల దినేష్,ఉపాధ్యక్షుడు వేముల రాజేష్,నియోజక వర్గ యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సింహ రాజు ప్రసాద్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు రాందెని మొగిలి,జక్కు రవి,ఎన్ఎస్ యుఐ అసెంబ్లీ అధ్యక్షులు అప్పం శ్రావణ్,టౌన్ యూత్ అధ్యక్షులు అప్పం తిరుపతి, వొజ్జల లక్ష్మణ్,సుముక్, అశెట్టి శ్రీనివాస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# కోటంచ పెట్రోల్ బంక్ ప్రారంభం



**గణపురం, నేటిధాత్రి :** గణపురం మండలం మంగళవారం మైలారం గ్రామంలో ప్రోప్రేటర్స్ ఎస్. వి .వెంకటేశ్వర స్వామి ,వేణుగోపాల్ గార్ల కోటంచ పెట్రోల్ బంక్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ధర్మ సమాజ్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి కండె రవి మహారాజ్ హాజరైనారు వారు మాట్లాడుతూ .ఉగాది పర్వదినం రోజున బంకు ప్రారంభమైనందుకు హర్షం వ్యక్తం చేశారు .కోటంచ పెట్రోల్ బంక్ నుండి నాణ్యమైన పెట్రోల్ డీజిల్ అందించి దినదినాభివృద్ధి చెందాలని కోరుకున్నారు.

# దుర్గామాత ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన కొరిమి రాజకుమార్



**భూపాలపల్లి, నేటిధాత్రి :** క్రోధి నామ ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని కేటీకే ఓసిటు గనిలోని విజయదుర్గా దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కొరిమి.రాజ్ కుమార్ ఈ సందర్భంగా రాజ్ కుమార్ మాట్లాడుతూ ఈ ఉగాది తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ కార్మిక సోదరులు,వారి కుటుంబ సభ్యులు ఎల్లప్పుడూ ఆయురారోగ్యాలతో ఉండాలని,రక్షణతో కూడిన ఉత్పత్తిలో అందరం భాగస్వామ్యులం కావాలని తద్వారా సంస్థ మరింత పురోగతి సాదిస్తుందని అందరూ సుఖ సంతోషాలతో ఉండాలని మనస్ఫూర్తిగా కోరుకుంటు న్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీసీ వైస్ ప్రెసిడెంట్ మాతంగి రామచందర్, అసిస్టెంట్ బ్రాంచ్ సెక్ర టరీ మధు విజేందర్, సీనియర్ మైనింగ్ స్టాప్ బ్రాంచ్ నాయకులు గుర్జె పల్లి సుధాకర్ రెడ్డి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పి జగత్ రావు, ఫిట్ సెక్రటరీ ఎల్ శంకర్ ఫిట్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

# ఉగాది వేడుకల్లో పాల్గొన్న అరూరి



**హసన్ పర్తి / నేటిధాత్రి :** శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది పండుగను పురస్కరించుకొని బీజేపీ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు గంట రవి కుమార్ ఆధ్వర్యంలో బీజేపీ పార్టీ జిల్లా కార్యాలయంలో నిర్వహించిన ఉగాది వేడుకల్లో పాల్గొన్న బీజేపీ పార్టీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్ధి అరూరి రమేష్ రాష్ట్ర బీజేపీ పార్టీ క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ ధర్మారావు,కో ఆపరేటివ్ బ్యాంక్ చైర్మన్ ఎర్రబెల్లి ప్రదీప్ రావు రాష్ట్ర,జిల్లా నాయకులు పాల్గొన్నారు.

నేటిధాత్రి
వరంగల్ హన్మకొండ



10-04-2024 బుధవారం

# హసన్‌పర్తిలో 335 క్వింటాల రేషన్ బియ్యం పట్టివేత

**హసన్ పర్తి/ నేటిధాత్రి :**
హన్మకొండ జిల్లా హసన్ పర్తి మండల శివారులో 335 క్వింటాల రేషన్ బియ్యాన్ని లారీలు తరలిస్తుండగా వరంగల్ టాస్క్ ఫోర్స్ పోలీసులు పట్టుకున్నారు. వీరు వరంగల్ ఎల్ బి నగర్ కు చెందిన జన్ను అనీల్ తో పాటూ మధ్యప్రదేశ్ కి చెందిన లారీ డ్రైవర్ సునీల్ రేషన్ బియ్యాన్ని పలువురి నుంచి సేకరించారు. టాస్క్ ఫోర్స్ పోలీసులు దాడి చేసి 13.65 లక్షల విలువైన రేషన్ బియ్యం స్వాధీనం చేసుకొని ఎలాంటి అనుమతులు లేకుండా బియ్యాన్ని తరలిస్తున్న ఇద్దరు వ్యక్తుల పై కేసు నమోదు చేసినట్లు హసన్ పర్తి సి ఐ సురేష్ తెలిపారు.



# ఆరూరి సమక్షంలో బీజేపీ పార్టీలో చేరిన పలువురు కార్యకర్తలు

**ధర్మసాగర్ / నేటిధాత్రి :**
వరంగల్ పార్లమెంట్ విజయానికి సిద్దమయ్యేందుకు హన్మకొండ జిల్లా ధర్మసాగర్ మండల కేంద్రంలోని సుష్మిత గార్డెన్స్ లో జరిగిన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిధిలోనీ ధర్మసాగర్ మరియు వేలేరు మండలాల విస్తృత స్థాయి సమావేశంలో పాల్గొన్న బీజేపీ పార్టీ వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి అరూరి రమేష్. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్, మరియు బి ఆర్ ఎస్ పార్టీ నుండి పలువురు కార్యకర్తలు బి జె పి పార్టీ లో చేరారు. వీరిని అరూరీ రమేష్ కండువా కప్పి పార్టలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఎంపి అభ్యర్థి మాట్లాడుతూ దేశంలో జాతీయ రహ దారులు, రైల్వేస్, పారిశ్రామిక శక్తి, విమానశ్రయాలు మోదీ హయాంలో మోదీ ముందు ఎలా ఉండేవో బేరీజు వేసుకుని మోడీ గారికి ఓటు వేయాలని అందరూ ఓటు హక్కును వినియోగించుకొని ప్రజాసామ్యాన్ని కాపాడాలన్నారు. ఓటు హక్కు ప్రాధాన్యం గురించి అబ్దుల్ కలాం ఎంతగా వివరించారో మనకు





తెలుసు మహిళలకు సమాన హక్కులను కల్పిస్తూ సైన్యంలో కూడా మహిళలకు ప్రాధ్యానత ఇచ్చారు మోదీ. ఆడబిడ్డల ఆత్మగౌరవం కాపాడేలా 13 కోట్ల టాయిలెట్స్ నిర్మించారు. మహిళలకు చట్ట సభలలో రిజర్వేషన్‌ను నాడు కాంగ్రెస్ అడ్డుకుంది కానీ మోదీ ధైర్యంతో మహిళ బిల్లును తీసుకోచ్చారు. మహిళలకు 33% రిజర్వేషన్ అమలయ్యేలా చట్టాన్ని రూపొందించారు. మహిళల కోసం ఉజ్వల్ పథకం కింద ఉచిత గ్యాస్ కనక్షన్స్ అందించారు మోదీ. త్రిపుల్ తలాక్‌ను రద్దు చేసి ముస్లీం మహిళలకు భరోసానిచ్చారు. ఎవరూ ప్రధాని మంత్రి అయితే ఈ దేశం అన్ని రకాలుగా అభివృద్ధి చెస్తారో వారికి ఓటు వేసి గెలిపించాలని అన్నారు. వరంగల్ ఎంపీగా నన్ను కూడా గెలిపించి ఢిల్లీ పంపాల్సిందిగా ప్రజలను కోరుతున్నానని తెలిపారు.
ఈ కార్యక్రమంలో రాష్ట్ర క్రమ శిక్షణ కమిటీ చైర్మన్ ధర్మారావు,మాజి ఎమ్మెల్యే రాజేశ్వర్ రావు,రాష్ట్ర ఉపాధ్యక్షులు విజయ రామ రావు,పార్లమెంట్ కన్వీనర్ కుమారస్వామి,నాయకులు సుభాష్,అసెంబ్లీ కన్వీనర్ అంజి రెడ్డి,కో కన్వీనర్ విరన్న, బీసీ మోర్చ అద్యక్షులు సంపత్,ఎస్సీ మోర్చ అద్యక్షులు భద్రయ్య,మహిళ మోర్చ అద్యక్షులు భాగ్యలక్ష్మి,మండల పార్టీ అధ్యక్షులు బూత్ స్థాయి నాయకుల కార్యకర్తలు పాల్గొన్నారు..

# అందరికీ మంచి జరగాలి ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు

## ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**శాయంపేట, నేటిధాత్రి:**
శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు వసంత ఋతువు చైత్ర మాసంలో వచ్చే శుక్ల పాడ్యమిని ఉగాది పండగ గా జరుపుకోవడం మన తెలుగు సంప్రదాయం. ఉగాది రోజు నుండే తెలుగు సంవత్సరం మొదలవుతుంది. అందుకే ఇది తెలుగు వారి మొదటి పండగ ఉగాది నాడు తినే పచ్చడిలో ఏ విధంగా అయితే షడ్రుచులు కలిపి తింటామో ఆ విధంగా ఈ సంవత్సరం పొడుగునా ఎదురయ్యే మంచి చెడులను కష్టసుఖాలను కూడా ప్రజలందరూ ఒకే విధంగా స్వీకరించాలని కోరుకుంటూ ఉగాది నాడు జరిగే పంచాంగ శ్రవణం వలన అందరికీ అంతా శుభమే జరగాలని ఉగాది పండగ ప్రజలందరికీ సకల శుభాలు పంచాలని, ప్రజల జీవితాల్లో సుఖశాంతులు తేవాలని, కష్టాలు నష్టాలు తొలగి ఆనందమయ జీవితాలకు ఈ పండగ నాది కావాలని ఈ క్రోధి నామ సంవత్సరంలో సమృద్ధిగా వర్షాలు కురవాలని పంటలు బాగా పండాలని రైతులు ఆర్థిక వృద్ధి సాధించాలని సకల వృ త్తుల వారు ఆనందంగా ఉండాలని కోరుకుంటారు భూపాలపల్లి నియోజకవర్గ ప్రజలు ఆయురారోగ్యాలు ఐశ్వర్యాలతో కలకాలం జీవించాలని, అంతేకాక కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ప్రజలకు క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు ఈ ఎన్నికల సమయంలో మనందరం క్రోధి నామ తెలుగు సంవత్సరంలో అడుగు పెడుతున్నాం క్రోధి అంటే కోపంతో ఉన్నవారు అని అర్థం అయితే నేడు మీ ఆగ్రహం ధర్మాగ్రహం కావాలి. ఆ ఆగ్రహంలో చెడు అంతా దహన మవ్వాలని కోరుకుందాం ఈ ఉగాది మీ ఇంటిల్లిపాదికీ శుభాలను కలిగించాలని. మీ కుటుంబ సభ్యులకు ఆనందాన్ని ఆరోగ్యాన్ని అభివృద్ధిని అందించాలని కోరుకుంటూ భూపాలపల్లి నియోజకవర్గ ఎమ్మెల్యే ప్రజలకు ఉగాది శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది.

# పోచమ్మ తల్లిని దర్శించుకున్న పడిదెల ప్రకాష్‌రావు కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షులు



**మొగుళ్ళపల్లి, నేటిధాత్రి :**
జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మొగుళ్లపల్లి మండల కేంద్రంలోని ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ గౌరవ అధ్యక్షులు పడిదెల ప్రకాష్ రావు ఆధ్వర్యంలో పోచమ్మ తల్లి ఆలయాన్ని దర్శించి పోచమ్మ తల్లికి మొక్కులు అప్పజెప్పడం జరిగింది అనంతరం గౌరవ అధ్యక్షులు ప్రకాష్ రావు మాట్లాడుతూ ఉగాది అంటే అందరికీ గుర్తుకు వచ్చేది తెలుగువారి పండగ తెలుగు సంవత్సరం ఈరోజు నుంచి ప్రారంభమవుతుంది కాబట్టి ఇది తెలుగువారి పండగగా గుర్తింపు తెచ్చుకుంది ఈ నూతన సంవత్సరంలో రాశి ఫలాలు, గృహ స్థితులు ఎలా ఉన్నాయో తెలుసుకొని గృహ శాంతులు లాంటివి జరిపించుకొని సుఖంగా ఉండేందుకు పంచాంగ శ్రవణాన్ని చేస్తారు కావున మన గ్రామంలో ఉన్నటువంటి ప్రజలు సుఖ సంతోషాలతో పిల్లాపాపలతో ఆనందంగా జీవించాలని ఆ పోచమ్మ తల్లిని వేడుకుంటున్న అన్నారు ఈ పోచమ్మ గుడి ని దర్శించుకున్న వారిలో వడ్లకొండ అశోక్ ఫ్యామిలీ, చెక్క శ్రీధర్, వనం రాజశేఖర్, వనం లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# మహానీయుల జయంతి వేడుకలు గ్రామాల్లో ఘనంగా ర్వహించాలి

## రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్య.



**చిట్యాల, నేటిధాత్రి :**
రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న అన్ని జిల్లా ,మండల ,గ్రామాల్లో బడుగు బలహీన వర్గాలైన ఎస్సి, ఎస్టి, బిసి మైనార్టీ కులాలకు చెందిన ప్రజల చీకటి జీవితాల్లో వెలుగులు నింపిన మహానీయులు మహాత్మా జ్యోతిరావు పూలే, డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ గార్లు అని ఆ మహానీయుల జయంతులు ఈ నెల 11న జ్యోతిరావు పూలే, 14న డాక్టర్ బి ఆర్ అంబేద్కర్ గార్ల జయంతి వేడుకలు గ్రామాల్లో ఘనంగా నిర్వహించాలని తెలంగాణా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ పుల్ల మల్లయ్యలి అన్నారు. మంగళవారం రోజున చిట్యాల మండల కేంద్రంలో జిల్లా ప్రచార కార్యాదర్శి గుర్రపు రాజేందర్ తో కలిసి ఆయన మాట్లాడుతూ మనకు స్వాతంత్ర్యం రాక ముందు ప్రజలు అనేక ఇబ్బందులు పడ్డారని, అంటరానితనం మూఢనమ్మకాలు అస్పృశ్యతా కులవ్యవస్థ అణిచివేతలు బాణిసత్వం అవమానాలు అధికంగా ఉండేదని తెలిపారు. వాటి నుండి విముక్తి చేయడమే కాకుండా ప్రజల చీకటి జీవితాల్లో వెలుగులు నింపిన మహానీయులు ఉన్నారని తెలిపారు.అందులో ఈ నెల 11న మహాత్మా జ్యోతిరావు పూలే, 14న బాబా సాహెబ్ అంబేద్కర్ గార్ల జయంతి వేడుకలు గ్రామగ్రామాన ఘనంగా నిర్వహించాలని మరియు వారి ఆశయాలను సిద్ధాంతాలు ముందుకు తీసుకెళ్లాలని కోరారు.

# ఐపీఎస్ సీనియర్ పోలీస్ ఆఫీసర్ రాజీవ్ రతన్ కన్నుమూత




**హైదరాబాద్, నేటిధాత్రి :**
ఉగాది పండుగ వేళ రాష్ట్ర పోలీస్ శాఖలో తీవ్ర విషా దం నెలకొంది. సీనియర్ ఐపీఎస్ అధికారి రాజీవ్ రతన్ మంగళవారం ఉదయం కన్నుమూశారు. గుండెపోటుతో మంగళ వారం ఆయన మృతి చెందారు. కాగా, 1991వ ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన రాజీవ్ రతన్.. ప్రస్తుతం తెలంగాణ విజిలెన్స్ డీజీగా పని చేస్తున్నారు. రాజీవ్ రతన్ మృతి పట్ల పలువురు పోలీస్ అధికారులు సంతాపం వ్యక్తం చేస్తున్నారు...

# తెలుగు రాష్ట్రాల్లో ఘనంగా ఉగాది వేడుకలు



**హైదరాబాద్, నేటిధాత్రి :**
తెలుగు నూతన సంవత్స రం ఉగాది పర్వదినాన్ని ఘనంగా జరుపుకొనేందుకు తెలుగు ప్రజలు సిద్ధమ య్యారు. శ్రీ క్రోధినామ సంవత్సరానికి స్వాగతం పలకనున్నారు. కొత్త ఏడాదిలో తమకు అంతా శుభం కలగాలని కోరుకుంటున్నారు. ఆలయాల్లో పూజలు నిర్వహించేందుకు సిద్ధమయ్యారు. రాశి ఫలాలు, పంచాంగ శ్రవణాలు వినేందుకు ఆసక్తితో ఎదురుచూస్తున్నారు. ఉగాది వేడుకల పూజా సామాగ్రి కొనుగోలు తో మార్కెట్లన్నీ రద్దీగా మారాయి. ఉగాది పచ్చడికి అవసర మైన మామిడికాయలు, వేపపువ్వు, బెల్లం తదితర సామగ్రి కొనుగోలుదారులతో మార్కెట్‌లు సందడిగా కనిపించాయి. పల్లె, పట్టణం తేడా లేకుం డా మార్కెట్ ఏరియాలన్నీ పూల అంగళ్లు జనంతో కిటకిటలాడాయి. పండుగ సందర్భంగా పూల కొనుగోళ్లకు డిమాండ్ కావడంతో అధిక ధరలు పలికాయి.

# నేటి నుండి భద్రాద్రిలో శ్రీరామనవమి కల్యాణ బ్రహ్మోత్సవాలు




**భద్రాచలం జిల్లా, నేటిధాత్రి :**
ఇవాల్టి నుండి భద్రాచలం శ్రీ సీతారామ చంద్ర స్వామి వారి దేవస్థానంలో శ్రీరామ నవమి వసంత పక్ష తిరు కళ్యాణ నవాహ్నిక బ్రహ్మోత్సవాలు అంగరంగ వైభవంగా ప్రారంభం కానున్నాయి. నేటి నుండి ఈ నెల 23వ తేదీ వరకు బ్రహ్మోత్సవాలు జరగనున్నాయి. ఉదయం అంతరాలయం లోని ధ్రువ మూర్తుల వద్ద ఉత్సవాలకు అనుజ్ఞ తీసుకొని ధ్వజారోహణం చేయనున్నారు. వేడుకల ప్రారంభానికి ముందుగా విశ్వక్సేన ఆరాధన, కర్మణ పుణ్యాహవాచన, రుత్విగ్వరణం, రక్షాబంధనం, స్నపన తిరు మంజనం, వాస్తు హోమం, ఉగాది పర్వదినం సంద ర్భంగా ఆలయానికి వచ్చే భక్తులకు ఉగాది ప్రసాద వితరణ, సాయంత్రం దర్బార్ సేవ తర్వాత నూతన పంచాంగ శ్రవణం తదితర కార్యక్రమాలను చేపట్టనున్నారు. అలాగే కల్పవృక్ష వాహనంపై తాత గుడి సెంటర్ వరకు స్వామివారికి తిరువీధి సేవ నిర్వహించనున్నారు.శ్రీరామనవమి బ్రహ్మోత్సవాలకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని దేవస్థానం ఈవో రమాదేవి తెలిపారు. ఈ నెల 16వ తేదీన సాయంత్రం నేత్రపర్వంగా ఎదుర్కోలు ఉత్సవం, 17వ తేదీన శ్రీరామనవమి కళ్యా ణ మహోత్సవం, 18వ తేదీన పట్టాభిషేక మహోత్స వం జరగనున్నాయి. బ్రహ్మోత్సవాల సందర్భంగా నిత్య కళ్యాణాలు రద్దు చేస్తున్నట్లు తెలిపారు. శ్రీరామనవమి సందర్భంగా మిథిలా ప్రాంగణంలో జరిగే వేడుకల కోసం కల్యాణ మండపాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దు తున్నామని ఈవో వెల్లడించారు. ప్రతి భక్తునికి స్వామివారి తలంబ్రాలు అందేలా ఈసారి 60 తలంబ్రాల కౌంటర్లు, స్వామివారి లడ్డూ ప్రసాదాన్ని భక్తులు కొను గోలు చేసేందుకు 19 కౌంటర్లను ఏర్పాటు చేశామన్నారు. భక్తుల సౌకర్యం కోసం 2.50 లక్షల లడ్డూలు, 5 లక్షల తలంబ్రాల ప్యాకెట్లను సిద్ధం చేశామని ఈవో రమాదేవి పేర్కొన్నారు...

# నూతన ఆర్డీఓ,ఎంఆర్ఓ కార్యాలయల ప్రారంభం

## 10వ తేదీ నుండి సేవలు ప్రజలకు అందుబాటులో

**పరకాల, నేటిధాత్రి :**
హన్మకొండ జిల్లా పరకాల పట్టణ మరియు పరిసర ప్రాంత ప్రజలకు,పరకాల డివిజన్ మండల అధికారులకు రెవెన్యూ డివిజనల్ అధికారి కార్యాలయము,పరకాల తహశీల్దార్ కార్యాలయము, పరకాల ప్రస్తుతము పనిచేయుచున్న కార్యాలయముల నుండి కొత్తగా నిర్మించబడిన కార్యాలయమునకు స్థానిక అమరదామం ఎదురుగా మార్చబడిందని 10ఏప్రిల్ నుండి పై రెవెన్యూ కార్యాలయముల విధులు కొత్తగా నిర్మించబడిన కార్యాలయములో జరుగుతాయని కావున అందరు గమనించవలసిందిగా తహశీల్దార్ భాస్కర్ ఒక ప్రకటనలో పేర్కొన్నారు.




# డేంజర్ బెల్స్ మోగిస్తున్న నాగర్జున సాగర్, శ్రీశైలం రిజర్వాయర్

## పొంచి ఉన్న తాగునీటి గండం!

**డెస్క్ , నేటిధాత్రి :**
తెలుగు రాష్ట్రాల్లోని వేలాది గ్రామాలకు తాగునీటిని అందించిన నాగార్జున సాగర్ అడుగంటుతోంది. దీంతో నాగార్జునసాగర్ లో ప్రమాదకర స్థాయి డెడ్ స్టోరేజీకి నీటి నిల్వలు పడిపోతుండడంతో డేంజర్ బెల్స్ ను మోగిస్తోంది. సాగర్ కృష్ణా జలాలపై ఆధారపడిన హైదరాబాద్ జంట నగరాలు, ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు తాగునీటి గండం పొంచి ఉంది.
తెలుగు రాష్ట్రాల వరప్రదాయినిగా ఉన్న నాగార్జునసాగర్ తీవ్ర వర్షాభావంతో వట్టిపోయింది. దీంతో నాగార్జునసాగర్ ఆయకట్టు కింద ఖరీఫ్, రబీ సీజన్ లో ప్రభుత్వం క్రాప్ హాలిడే ప్రకటించింది. మరోవైపు వేసవి కాలం ప్రారంభం కావడంతో సాగర్ కృష్ణా జలాలపై ఆధారపడిన హైదరాబాద్ జంట నగరాలు, ఖమ్మం, ఉమ్మడి నల్లగొండ జిల్లాల్లో నీటి మంచినీటి ఎద్దడి తీవ్రమవుతోంది.

### డెడ్ స్టోరేజ్‌కి చేరుకున్న నీటి మట్టం..

590 అడుగుల గరిష్ట నీటి స్థాయి మట్టం కలిగిన నాగార్జునసాగర్ రిజర్వాయర్ లో ప్రస్తుతం 511 అడుగుల నీటిమట్టంతో 133.7 టీఎంసీల నీరు ఉంది. సాగర్ డెడ్ స్టోరేజ్ 510 అడుగులు 131 టీఎంసిలుగా నిర్ణయించడం జరిగింది. అయితే డెడ్ స్టోరేజ్ కి కేవలం మూడు అడుగుల దూరంలోనే ఉంది సాగర్ డ్యామ్. దీంతో నాగార్జునసాగర్‌లో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. గత ఏడాది ఇదే సమయంలో 528.30 అడుగులతో 164 టీఎంసీల నీరు ఉంది. గత ఏడాదితో పోల్చితే నాగార్జునసాగర్ రిజర్వాయర్ లో 31 టీఎంసీల నీటి లభ్యత తక్కువగా ఉంది. గతంలో ఎన్నడూ లేని విధంగా నాగార్జునసాగర్ రిజర్వాయర్ లో నీటిమట్టం డెడ్ స్టోరేజ్ కి చేరుకుంటోంది.

### తాగునీటికి కటకట..

నాగార్జునసాగర్ రిజర్వాయర్ నుండి హైదరాబాద్ జంట నగరాలు ఉమ్మడి నల్లగొండ, ఖమ్మం జిల్లాలకు తాగునీటి సరఫరా జరుగుతోంది. నాగార్జున సాగర్ ఎడమ కాలువ ద్వారా ఖమ్మం జిల్లా పాలేరు రిజర్వాయర్ ద్వారా తాగునీటిని అందిస్తున్నారు. సాగర్ రిజర్వాయర్ బ్యాక్ వాటర్ నుంచి పుట్టంగండి వద్ద ఎలిమినేటి మాధవరెడ్డి ఎత్తిపోతల పథకం ద్వారా రెండు మోటార్లతో 900 క్యూసెక్కుల నీటిని అక్కంపల్లి రిజర్వాయర్ కు పంపింగ్ చేస్తున్నారు. ఇక్కడి నుంచి జంట నగరాలకు 550 క్యూసెక్కులు, ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని 597 గ్రామాలకు రోజుకు 25 క్యూసెక్కుల తాగునీటిని సరఫరా చేయాల్సి వస్తోంది.
ప్రస్తుతం నాగార్జునసాగర్ రిజర్వాయర్ లో నీటి లభ్యత తక్కువగా ఉండడంతో తాగునీటికి ప్రమాదం పొంచి ఉంది. సాగర్ నీటిమట్టం డెడ్ స్టోరేజ్ కి చేరువలో ఉంది. డెడ్ స్టోరేజీకి ఎగువన ఉన్న కేవలం రెండు టీఎంసీల నీరు మాత్రమే ఉంది. ప్రస్తుతం అయితే ఏప్రిల్ నెల వరకు ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని రిజర్వాయర్లలో తాగునీటికి సరిపడా నీరు ఉంది. మే, జూన్, జూలై మూడు నెలలకు తాగునీటికి కటకట ఏర్పడే పరిస్థితి ఉంది.

### జీరో లెవల్ నుంచి పుట్టంగండి వద్ద పంపింగ్..

హైదరాబాద్ జంట నగరాలకు మంచినీటి సరఫరాను ప్రస్తుతం పుట్టంగండి ఎత్తిపోతల పథకం ద్వారా జరుగుతోంది. 510 అడుగుల డెడ్ స్టోరికి దిగవకు నీటిమట్టం పడిపోతే పంపింగ్ కష్టమే అవుతుంది. నీటి మట్టాలు 510 అడుగుల దిగువనకు చేరినప్పుడు బ్యాక్ వాటర్ వద్ద జీరో పాయింట్ నుంచి డ్రెడ్జింగ్ ప్రక్రియతో భారీ మోటార్లతో పంపింగ్ చేసేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. మరోవైపు 1450 కోట్ల రూపాయలతో సుంకిశాల వద్ద మూడోదశ పైపు పనులు కూడా కొనసాగుతున్నాయి. మంచినీటి ఎద్దడిని నివారించేందుకు అత్యవసర పనులను చేపడుతున్నారు.
మరోవైపు ఏపీ తాగునీటి అవసరాలకు ఐదు టీఎంసీల నీటిని కుడి కాలువ ద్వారా విడుదల చేస్తున్నారు. దీంతో రెండు రోజుల్లో డెడ్ స్టోరేజ్ కి చేరుకునే ప్రమాదం ఉంది. భవిష్యత్ అవసరాలకు శ్రీశైలం, జూరాల ప్రాజెక్టు నుంచి నీటిని తీసుకునే అవకాశం కూడా లేదు. ఇప్పటికే ఆ రెండు ప్రాజెక్టులు వట్టిపోయి ఉన్నాయి. మరో మూడు నెలల పాటు తాగునీటి అవసరాలు ఎలా తీర్చుకోవాలని దానిపై అధికారులు తలలు పట్టుకుంటున్నారు.

### డెడ్ లెవెల్‌కు చేరువలో శ్రీశైలం జలాశయం..

అటు నంద్యాల జిల్లా రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలకు సాగు త్రాగునీరందించే శ్రీశైలం జలాశయం ఇప్పుడు నీటి నిల్వలు తగ్గిపోయి వెలవెలబోతుంది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలకు అవసరమైన 215 టీఎంసీలకు గాను.. ఇప్పుడు మిగిలింది 34 టీఎంసీల నీరు మాత్రమే నిల్వ ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఇక ఈ ఎండాకాల సీజన్‌లో రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలు తాగు నీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కోవాలసిన పరిస్థితి ఏర్పడనుంది.

### శ్రీశైలం పూర్తి స్థాయి సామర్థ్యం 215 టీఎంసీలు..

శ్రీశైలం జలాశయంలో గత ఏడాది ఏప్రిల్ 8 ఇదే సమయానికి 805.80 అడుగులుగా 31.9380 టీఎంసీ నీరు ఉంది. అయితే ప్రస్తుతం నీటిమట్టం 810.70 అడుగులుగా ఉంది. శ్రీశైలం జలాశయం పూర్తి స్ధాయి నీటిమట్టం 885 అడుగులు. కాగా ప్రస్తుతం 809.90 అడుగులుగా ఉంది. పూర్తిస్ధాయి నీటి నిల్వ సామర్థ్యం 215 టీఎంసీలు కాగా ప్రస్తుతం 34.2438 టీఎంసీలుగా నమోదైంది.
అయితే శ్రీశైలం జలాశయం ప్రస్తుతం నీరులేక అడుగంటిపోయింది.

# చిత్రపురిలో చిత్రవిచిత్ర దోపిడీ విన్యాసాలు - ఎపిసోడ్-1






చీఫ్ ఎడిటర్
కట్టా రాఘవేంద్రరావు
9063524196, 9908658888

## ▸▸నలభై ఏళ్లుగా కొనసాగుతున్న సంక్షోభం.

## ▸▸జరుగుతున్న తతంగంపై రేవంత్ సర్కార్ దృష్టి.

హైదరాబాద్,నేటిధాత్రి:

వాళ్లు సినీపెద్దలు. పేద సినీ కార్మికుల భూమిపై వాలిన గద్దలు! సామాజిక సమస్యలపై సినిమా తీస్తారు. సమాజ సమస్యలను ఇతివృత్తంగా సినిమాలు నిర్మిస్తారు. పేదల జీవితాలను కళ్లకు కట్టినట్లు తీస్తారు. యువతకు ఆదర్శాలు నేర్పుతారు. పాలకులకే పాఠాలు నేర్పుతారు. ప్రతిసినిమాలో ఆదర్శాలు వల్లిస్తారు. పేదల జీవితాలను ఎలా బాగు చేయొచ్చొ చూపిస్తారు. సినిమను రక్తికట్టించి కాసుల వర్షం కురిపించుకుంటారు. నిజ జీవితంలో ఆదర్శాలు గాలికి వదిలేస్తారు. సమాజంలో వున్న పేదలపై వున్న ప్రేమ, తమ సినిమాకు పనిచేసే పేద కార్మికులపై వుండదు. పేదల జీవితాలను పెద్దలు చిద్రం చేస్తున్నారని సినిమాలు తీస్తారు. తమ సినిమాలకు నిత్యం సాయపడే పేద కార్మికుల పొట్టకొడుతుంటారు. పేదలకు ప్రభుత్వాలు స్థలాలివ్వాలని పోరాటాల సినిమాలు తీస్తారు. సినీ కార్మికులకు ప్రభుత్వాలు ఇచ్చిన భూముల్లో వాలిపోతారు. చెప్పడానికే నీతలు..తర్వాత తీసేది గోతులు..ఇదీ తెలుగు సినీ పెద్దల నిర్వాకాలు. అవును..ఈ బాగోతాలు చూడాలంటే, వినాలంటే చిత్రపురి కాలనీ బాధలు తెలుసుకోవాలి. కార్మికుల పెడుతున్న కన్నీటి బాధలు వినాలి..సినీ పెద్దలు చేస్తున్న ఆగడాలు ఎంత దుర్మార్గంగా వున్నాయ తెలుసుకోవాల్సిందే. ప్రభుత్వ పెద్దల దాకా ఆ కార్మికుల గోస చేరాల్సిందే. పాలకపెద్దల దృష్టికి కార్మికుల గోడు చేరాల్సిందే..

### రంగుల ప్రపంచంలో విషవలయాలు అనేకం వుంటాయి.

విషనాగులు కోరలు చాచుకొని వుంటాయి. నీతులు మాత్రం చెప్పడానికే, తప్ప ఆచరించడానికి కాదనుకునేవారే ఎక్కువగా వుంటారు. అందులోనూ సినీ రంగంలో మరీ ఎక్కువగా వుంటారు. అదో మాయా ప్రపంచం. ప్రపంచమంతా తమలో వుందనే భావనతో కలలు కంటుంటారు. సీని కార్మికుల జీవితాలతో ఆడుకుంటుంటారు. వారి బతుకులతో చెలగాటమాడుకుంటారు. అందటా వివక్షే..ఒకసినిమా తీయాలంటే నిర్మాత ఒక్కడుంటే చాలదు. ఒక్క దర్శకుడితోనే సినిమా పూర్తి కాదు. హీరో వుంటేనే సినిమా పరిపూర్ణమనరు. తెరమీద కనిపించే కార్మికులే కాదు, తెర వెనక కష్టపడే ఎంతో మంది కార్మికులు కలిస్తేనే సినిమా. అందరూ ఇష్టపడి పనిచేస్తేనే సినిమా. సినీ నిర్మాతలు కాసులు ఖర్చుపెడితే, కార్మికులు కష్టపడితే సినిమా అవుతుంది. అంతే కాని నిర్మాత చేతిలో డబ్బులు పట్టుకొని తిరిగితే సినిమాకాదు. కాని పెట్టుబడి దారుడు ఎక్కడైనా దోపిడీ దారుడే. నిర్మాత ఒక్కడే బాగుంటే సినీ పరిశ్రమ బాగున్నట్లు కాదు. అందరూ బాగుంటేనే సినిమా పరిశ్రమ బాగున్నట్లు...అందరూ సంతోషంగా వుంటనే సినీ పరిశ్రమ బతుకుతున్నట్లు. కాని కొందరు సినీ పెద్దల మూలంగా ఎంతోమంది సినీ కార్మికులు కన్నీళ్లు మింగి బతుకుతున్నారు. కష్టాల జీవితం గడుపుతున్నారు. ఆకలి, దప్పులతో సావాసం చేస్తున్నారు. వేషం కోసం జీవితం త్యాగం చేసుకుంటున్నారు. తెరమీద కనిపిస్తే చాలు అదే జీవితమనుకుంటారు. కష్టాలు ... కాష్టాల దాకా తరుముకెళ్లినా ఫరవాలేదనుకుంటూ వేషాల కోసం ఎదురుచూస్తుంటారు. అక్కడే పని కోసం కరిగిపోతుంటారు. అలాంటి వారి బలహీనతే నిర్మాతలకు పెట్టుబడి అవుతోంది. వెట్టికి దారి చూపుతోంది. అలాంటి కార్మికుల కోసం ప్రభుత్వాలు కనికరించి తల దాచుకోవడానికి ఇంత చోటిస్తే దాన్ని కూడా కొందరు మింగేస్తున్నారు...ఇదా పెద్దల నీతి..ఇదా మనం నేర్చుకున్న సంస్కృతి. ఇదా మనం రేపతి తరానికి నేర్పుతున్నది.

### కార్మికుల పక్షాన పోరాటం చేసుకందుకు ఎవరూ ముందుకు రాదు.

ఇదే సినీ పెద్దలకు కలిసొస్తున్న అంశం. అదే కార్మికుల పాటిల శాపం. నిజానికి సినిమా తీయమని నిర్మాతను ఎవరూ కోరరు. కాని కొందరు మేం నిర్మాతలమని కార్మికుల జీవితాలతో ఆడుకుంటుంటారు. ఇది అన్యాయం. అక్రమం. అందుకు చిత్ర పురే నిదర్శనం. ఒకప్పుడు చెన్నైలో వున్న సినీ పరిశ్రమను హైదరాబాద్‌కు తెచ్చింది కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం. ముఖ్యమంత్రి చెన్నారెడ్డి. తర్వాత సినీ పరిశ్రమకు మేలు చేసింది కోట్ల విజయభాస్కరరెడ్డి. ఆ కాలంలో తెలుగు సినీ కార్మికులకు చెన్నైలో చోటు లేదు. సినిమాలలో వేషం లేదు. పని చేసేందుకు పని లేదు. దాంతో సీనీ రంగంలో స్థిరపడాలనుకున్నవారికి దారి అప్పటి ప్రభుత్వం దారి చూపాలనుకున్నది., వారికింత నీడకల్పించేదుకు, స్టూడియోలకు దగ్గరగా వుంటే వారి జీవితాలు బాగుంటాయని నమ్మి చిత్ర పురికి ప్రభుత్వం కొంత స్థలం కేటాయించింది. నిర్మాతలకు స్టూడియోలకు స్థలం ఇచ్చినట్లే కార్మికులకు కూడా స్థలం కేటాయించింది. ఇది జరిగి నలభై ఏళ్లు గడుస్తోంది. కాని అక్కడ కార్మికులకు స్థలం అందిందిలేదు. ఇల్లు కట్టించి ఇచ్చింది లేదు. కనీసం స్థలాల కేటాయింపులే ఇంతవరకు జరగలేదు. ఒకప్పుడు వేళల్లో వున్న కార్మికుల కోసం ఇచ్చిన స్థలం ఇప్పుడు లక్షలకు చేరుకున్నారు. దాంతో కార్మికుల మధ్య విభేదాలు సృష్టించి, వారి మధ్య అంతరాలు పెంచి, చిత్రపురిని అడుగులు ముందుకు పడకుండా కొందరు సినీ స్కెచ్‌లేశారు. కార్మికులకు కేటాయించిన భూముల్లోకి చొరబడ్డారు. అందులో కొందరు నిర్మాతలు ముందున్నారు. స్థలాలను స్వాదీనం చేసుకున్నారు.

### నిజానికి చిత్ర పురి కాలనీ అన్నది సినీ కార్మికుల కోసం అప్పటి ప్రభుత్వం కేటాయించిన స్థలం.

అంటే జూనియర్ 24 క్రాఫ్ట్‌లకు చెందిన కార్మికుల కోసం కేటాయించడం జరిగింది. దానిపై సినీ పెద్దల కన్ను పడింది. అంతే అప్పటినుంచి కార్మికులకు అందింది లేదు. కాని సినీ పెద్దలు మాత్రం వాటాలు పంచుకున్నట్లు పంచుకున్నారు. వాటిలో రో హౌజులు కట్టుకున్నారు. సుమారు 250 మంది పెద్దలు అక్కడ తిష్టవేశారు. సినీ కార్మికుల ఆ స్థలం కేటాయించినప్పుడు అది పెద్ద ఖరీదు కాదు. నేడు ఎంతో ఖరీదు. ఆ స్థలాల అప్పగింత ఓ కొలిక్కి రాక పోవడంతో అప్పుడు సాధ్యం కాలేదు. దాన్ని ఆసరా చేసుకొని ఇప్పుడు సినీ పెద్దలు ఆక్రమించేశారు. అసలు అక్కడ పెద్దలకు గజం స్థలం కూడా వుండకూడదు. భవిష్యత్తులో ఇలా జరుగుతుందనే ఊహించి, అప్పట్లోనే పకడ్బందీ జీవోలు జారీ చేశారు. ప్రభుత్వానికి పన్నులు చెల్లించేంత ఆదాయం వున్న వారెవరికీ ఆ చిత్రపురిలో స్థలాలు కేటాయించొదన్నది స్పష్టంగా జీవోల్లో రాశారు. అది అప్పటి మాట. కాని కాలం మారింది. ఆ జీవో మరుగున పడింది. తెలంగాణ వచ్చింది. పాత జీవోల రూపం మారింది. కేసిఆర్ ప్రభుత్వం సినీ పెద్దలకు అనుకూలంగా కొన్ని జీవోలు మలిచింది. పాత జీవోలను తొక్కిపెట్టింది. అది సినీ పెద్దలకు అనుకూలంగా మారింది. కార్మికుల నోటి కాడి ముద్దను దోచుకునేలా చేసింది. ఇదిలా వుంటే కొంత మంది బిఆర్ఎస్ పెద్దలకు కూడా ఇందులో రోహౌజ్‌లున్నాయి. అసలు ఆ స్థలం ఉద్దేశ్యమేమిటి? ఆ స్థలాలు ఎవరికివ్వాలి? వాటిని పేద కళాకారులకు ఎలా అప్పగించాలి? అన్నదానిని గత ప్రభుత్వం తుంగలో తొక్కింది. బిఆర్ఎస్ నాయకులకు కూడా రో హౌజ్‌ల పేరుతో దోడిపీకి పాల్పడింది.

### తెలంగాణలో సుమారు 27 వేల వరకు 24 క్రాఫ్టులలో కార్మికులున్నారు.

తెలుగు చిత్ర సీమ కింద కనీసం ఒక లక్ష మంది వున్నారు. వారిలో ఇప్పటికీ ఎవరికీ



న్యాయం జరగలేదంటే పాలకులు చేస్తున్న నిర్వాకాలేమిటి? నిర్మాతలు చేస్తున్న ఆగడాలేమిటి? పేదల స్థలాలు లాక్కొవడమేమిటి? వాటిలో ఇండ్లు కట్టుకోవడమేమిటి? ఇదే స్థలం సామాన్యులకు కేటాయిస్తే ఏ నాయకుడు కన్నేయలేరు. ప్రజలు తిరగబడతారు. కాని సినీ కార్మికులు కొట్లాడరు. కడుపు కాలినా సినీ పెద్దల మీద యుద్దానికి సిద్దం కారు. ఇదే వారి ధైర్యం. ఎదురు తిరిగితే వేషం పోతుందేమో? అన్న భయం. ఇప్పటికైనా మించిపోయింది లేదు. రాష్ట్ర ప్రభుత్వం చొరవ తీసుకుంటే కార్మికులు న్యాయం జరుగుతుంది. అందువల్ల బక్క పేద కార్మికుల జీవితాల మీద దెబ్బకొట్టడానికి, వారి బతుకులను తుంచేయడానికి పూనుకున్న వారిని రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాల్సిన అవసరం వుంది. కార్మికులకు కేటాయించిన స్థలాలు ఎవరూ కొనుగోలు చేయడానికి వీలులేదు. ఆక్రమించేందుకు అంతకన్నా వీలు కాదు. కాని రో హౌజ్‌ల పేరుతో ఇండ్లు కట్టుకున్న పెద్దలకు తగిన పాఠం నేర్పాలి. వారు కట్టుకున్న ఇండ్లపై ప్రభుత్వం బుల్డోజర్లు పంపాలి. ఎందుకంటే కార్మికులను నోరుండదు. నోరు తెరిస్తే ఆకలి తీరదు. అందుకే కన్నీళ్లను దిగమింగుకుంటున్న కార్మికులకు న్యాయంజరగాలి. చిత్ర పురి నుంచి గద్దలను తరిమేయాలి.

మీరు మన నేటిధాత్రిలో ఈ వార్తను వినడానికి,చదవడానికి క్యూఆర్‌ని స్కాన్ చేయ్యండి

# ఘనంగా పంచాంగ పఠనం

- అంగరంగ వైభవంగా క్రోధినామ సంవత్సర ఉగాది వేడుకలు....
- గ్రామ పురోహితుడు అనిల్ శర్మ



**చేర్యాల, నేటిధాత్రి :**
చేర్యాల మండల పరిధిలోని పోతిరెడ్డిపల్లి గ్రామంలో అంగరంగ వైభవంగా, ఘనంగా, కన్నుల పండుగగా క్రోధి నామ సంవత్సర ఉగాది వేడుకలు రామాలయంలో గ్రామ పురోహితుడు అనిల్ శర్మ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా అనిల్ శర్మ మాట్లాడుతూ గ్రామంలోని పాడి, పంట, పశుసంపద బాగా అభివృద్ధి చెందాలని, ప్రజలు ఆరోగ్యంగా సుభిక్షంగా ఉండాలని ఆకాంక్షించారు. అనంతరం గ్రామ ప్రజలు గాచార బలం, బలహీనతలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గేట్ మీటింగ్



**జైపూర్, నేటిధాత్రి:**
మంచిర్యాల జిల్లా జైపూర్ మండలం ఉగాది పర్వదినం సందర్భంగా మంగళవారం రోజున ఐకె 1ఎ గని ప్రాంగణంలో ఫిట్ కార్యదర్శి చింతల నవీన్ రెడ్డి అధ్యక్షతన జరిగిన గేట్ మీటింగ్ కి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ఏఐటీయూసీ అధ్యక్షుడు కామ్రేడ్ వాసిరెడ్డి సీతారామయ్య ఉద్యోగ సోదరులందరికీ తెలుగు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుర్తింపు సంఘం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను అమలుపరచుటకై కృషి చేస్తున్నామని గతంలో మాదిరిగా కాకుండా సంస్థలోని అన్ని అంతర్గత ఖాళీలను పారదర్శకంగా భర్తీ చేపిస్తామని ఎలాంటి పైరవీలు లేకుండా సీఎంపిఎఫ్ లోన్లు అందరికీ చేరేలా చూస్తామని, సమాజంలో జరుగుతున్న అవినీతిని అరికట్టడానికి గుర్తింపు సంఘం చేయబోయే పోరాటాల్లో ఉద్యోగ సోదరులందరూ కలిసి రావాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప ప్రధాన కార్యదర్శి కె. వీరభద్రయ్య, శ్రీరాంపూర్ బ్రాంచ్ కార్యదర్శి బాజీ సైదా,నాగభూషణం ఐకె ఒసి కార్యదర్శి అగు శ్రీకాంత్, ధరణి దేవేందర్ ,అరిక రాజయ్య ,తిరుపతి రమేష్ ,శ్రీకాంత్ ,మహేందర్ ,సురేష్, వెంకటస్వామి, పద్మరాజ్ విజయ్ కుమార్, ఇక్బాల్ హుస్సేన్ ,గట్టయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

# చీఫ్ ఎలక్షన్ కమిషనర్ రాజీవ్ కుమార్‌కు 'జెడ్' కేటగిరి సెక్యూరిటీ

**డెస్క్, నేటిధాత్రి :**
భారత ప్రధాన ఎన్నికల అధికారి రాజీవ్ కుమార్‌కు కేంద్ర ప్రభుత్వం భద్రతను పెంచింది. కేంద్ర హోంశాఖ ఆయనకు 'జెడ్' కేటగిరి భద్రత కల్పించింది. నిఘా వర్గాల నుంచి వచ్చిన సమాచారం మేరకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తున్నది. చీఫ్ ఎలక్షన్ కమిషనర్ భద్రతకు ఎలాంటి ముప్పు ఉందని ఐబీ చెప్పిందో మాత్రం కేంద్రం వెల్లడించలేదు.
భద్రత పెంచడంతో ఇప్పుడు 'జెడ్' కేటగిరీ కింద సీఈసీ రాజీవ్‌కుమార్‌కు నిత్యం 33 మంది సీఆర్‌పీఎఫ్ కమాండోస్ రక్షణ కల్పించనున్నారు. లోక్‌సభ ఎన్నికల ముందు ప్రధాన ఎన్నికల అధికారికి భద్రత పెంచడం అసలు ఏం జరుగుతుందోనన్న టెన్షన్‌ను పెంచింది. అదేవిధంగా తృణమూల్ కాంగ్రెస్ లాంటి కొన్ని ప్రతిపక్ష పార్టీలు కేంద్ర ఎన్నికల సంఘానికి వ్యతిరేకంగా



ఆందోళనలు చేస్తున్నాయి. ఇది కూడా సీఈసీ సెక్యూరిటీ పెంపునకు ఒక కారణం అయివుండవచ్చనే చర్చలు వినిపిస్తున్నాయి.

# 'మహా'కూటమిలో సీట్ల సర్దుబాటు ఫైనల్

## ఎవరెన్ని స్థానాల్లో పోటీ అంటే..!

**డెస్క్, నేటిధాత్రి :**
మహారాష్ట్రలోని మహాకూటమిలో సీట్ల సర్దుబాటు పూర్తయ్యింది. ఈ లోక్‌సభ ఎన్నికల్లో ఎవరెన్ని స్థానాల్లో పోటీ చేయాలనే విషయంలో శివసేన (ఉద్ధవ్ థాకరే వర్గం), ఎన్సీపీ (శరద్‌పవార్ వర్గం), కాంగ్రెస్ పార్టీల మధ్య ఏకాభిప్రాయం కుదిరింది. ఈ మేరకు మహాకూటమి నేతలు ఉమ్మడి ఒక ప్రకటన చేశారు. మొత్తానికి 21-17-10 ఫార్ములాను ఫైనల్ చేసినట్లు తెలిపింది
మహాకూటమి ప్రకటన ప్రకారం.. ఉద్ధవ్ థాకరే వర్గం శివసేన అత్యధికంగా 21 స్థానాల్లో బరిలో దిగుతోంది. ఆ తర్వాత కాంగ్రెస్ పార్టీ 17 స్థానాల్లో పోటీ చేయనుంది. ఇక శరద్‌పవార్ వర్గం ఎన్సీపీ 10 స్థానాల్లో పోటీ పడనుంది. ఇన్నాళ్లు సాంగ్లీ లోక్‌సభ స్థానం కోసం ఉద్ధవ్ శివసేన, కాంగ్రెస్ పోటీపడ్డాయి. సాంగ్లీలో మాకు పట్టుందని, ఇద్దరు ఎమ్మెల్యేలు ఉన్నారని, కాబట్టి ఆ స్థానంలో మా అభ్యర్థే పోటీలో ఉండాలని కాంగ్రెస్ వాదిస్తూ వచ్చింది. కానీ ఉద్ధవ్ శివసేన అందుకు ససేమిరా అంది. సాంగ్లీ స్థానం తమకే కావాలని పట్టుబట్టింది.




ఎట్టకేలకు కాంగ్రెస్ మెట్టుదిగడంతో సర్దుబాటు ఫైనల్ అయ్యింది. దాంతో సాంగ్లీ నుంచి శివసేన (యూబీటీ).. రెజ్లర్ చంద్రహార్ పాటిల్‌ను తమ అభ్యర్థిగా ప్రకటించింది. అయితే అంతకుముందు కాంగ్రెస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి వసంత్‌దాదా పాటిల్ మనవడు విశాల్ పాటిల్‌ను సాంగ్లీ అభ్యర్థిగా ఖరారు చేసింది.
ఇప్పుడు సాంగ్లీ సీటు పొత్తులో భాగంగా శివసేనకు వెళ్లడంతో స్థానిక కాంగ్రెస్ నేతలు ఢిల్లీకి వెళ్లి హైకమాండ్‌ను కలిశారు. విశాల్ పాటిల్‌ను పార్టీ అభ్యర్థిగా ప్రకటించి వెనక్కి తగ్గడంతో పార్టీ శ్రేణుల్లో నిరుత్సాహం నెలకొందని తెలిపారు. దాంతో విశాల్ పాటిల్‌ను రాజ్యసభకు పంపిస్తామని కాంగ్రెస్ హైకమాండ్ హామీ ఇచ్చింది. దాంతో సమస్య సద్దుమణిగింది.

# ఎన్నికల్లో తన కుమారుడికి భంగపాటు తప్పదన్న ఏకే ఆంటోనీ

**డెస్క్, నేటిధాత్రి :**
రానున్న లోక్‌సభ ఎన్నికల్లో కేరళ నుంచి బీజేపీ తరపున పోటీ చేస్తున్న తన కుమారుడికి ఓటమి తప్పదని కాంగ్రెస్ సీనియర్ నేత ఏకే ఆంటోనీ అన్నారు. తన కుమారుడిపై దక్షిణ కేరళ నియోజకవర్గంలో పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి ఆంటో ఆంటోనీ విజయం సాధిస్తారని ఆంటోనీ ఆశాభావం వ్యక్తం చేశారు.
కాంగ్రెస్ నేతల వారసులు బీజేపీలో చేరడం తప్పిదమని, కాంగ్రెస్ తన మతం, అభిమతమని ఆంటోనీ స్పష్టం చేశారు. తిరువనంతపురంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోదీ, బీజేపీ, ఆరెస్సెస్‌పై కాంగ్రెస్ పోరాటం కొనసాగుతుందని అన్నారు. కేరళ ప్రజలు సీఎం పినరయి విజయన్ వ్యాఖ్యలను సీరియస్‌గా తీసుకుంటారని తాను అనుకోవడం లేదని ఆంటోనీ పేర్కొన్నారు.



జాతీయ అంశాలపై కాంగ్రెస్ పార్టీ ఓ స్పష్టమైన వైఖరి తీసుకోవడం లేదని కేరళ సీఎం చేసిన ఆరోపణలను ఆయన తోసిపుచ్చారు. విపక్ష ఇండియా కూటమి రోజురోజుకూ బలపడుతుండగా బీజేపీ బలహీనపడుతున్నదని, రానున్న లోక్‌సభ ఎన్నికల అనంతరం కేంద్రంలో కాంగ్రెస్ సర్కార్ కొలువుతీరే అవకాశాలున్నాయని చెప్పారు.

# అమెరికాలో అదృశ్యమైన హైదరాబాద్ విద్యార్థి మృతి

**హైదరాబాద్, నేటిధాత్రి :**
అమెరికాలో భారతీయ విద్యార్థుల మరణాలు ఆగడం లేదు. కొన్ని వారాల క్రితం క్లేవ్ ల్యాండ్‌లో అదృశ్యమైన హైదరాబాద్ విద్యార్థి మహమ్మద్ అబ్దుల్ అర్ఫాత్(25) మృతి చెందాడు. ఈ విషయాన్ని న్యూయార్క్‌లోని భారత దౌత్య కార్యాలయం మంగళవారం ఎక్స్‌లో ప్రకటించింది. మేము గత కొంతకాలంగా వెతుకుతున్న మహమ్మద్ అబ్దుల్ అర్ఫాత్ ఓహైయోలోని క్లేవ్‌ల్యాండ్‌లో మృతి చెందాడు. అతడి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి. ఈ ఘటనపై పూర్తిస్థాయిలో దర్యాప్తు చేసేందుకు స్థానిక పోలీసులతో మేం సంప్రదింపులు జరుపుతున్నాం. మృతదేహాన్ని తరలించడానికి సహాయం చేస్తాం అని పేర్కొంది.
హైదరాబాద్‌కు చెందిన అబ్దుల్ గత నెల 7వ తేదీ నుంచి అదృశ్యమయ్యాడు. అతడు క్లేవ్‌ల్యాండ్ విశ్వవిద్యాలయంలో ఐటీ మాస్టర్స్ డిగ్రీ చేస్తున్నాడు. తమకు గుర్తు తెలియని వ్యక్తుల నుంచి బెదిరింపు ఫోన్ కాల్ వచ్చిందని అతడి తండ్రి మహమ్మద్ సలీం వెల్లడించారు. వారు 1200 డాలర్లు డిమాండ్ చేస్తున్నారని, ఇవ్వని పక్షంలో తమ కుమారుడి కిడ్నీ విక్రయిస్తామని హెచ్చరించినట్లు పేర్కొన్నారు. తాము అంగీకరించి, అబ్దుల్ వాళ్ల ఆధీనంలోనే ఉన్నట్లు ఆధారాలు చూపాలని అడిగామన్నారు. దీనికి కిడ్నాపర్లు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేసి ఫోన్ పెట్టేశారని తెలిపారు. మళ్లీ కాల్ చేయలేదని సలీం పేర్కొన్నారు. కాకపోతే కిడ్నాపర్ మాట్లాడటా



నికి ముందు ఫోన్‌లో ఎవరిదో ఏడుపు వినిపించిందన్నారు. ఆ నంబర్‌ను అమెరికాలోని తమ బంధువులకు పంపి, క్లేవ్ ల్యాండ్ పోలీసులకు అందజేయాలని చెప్పినట్లు సలీం చెప్పారు. 2024 జనవరి నుంచి ఇప్పటి వరకు 11 మంది భారతీయ విద్యార్థులు అమెరికాలో ప్రాణాలు కోల్పోయారు.

# హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రూ పాషాని కలిసిన కాంగ్రెస్ వరంగల్ ఎంపీ అభ్యర్థి కావ్య, ఎమ్మెల్యే కడియం

**డెస్క్, నేటిధాత్రి :**
రంజాన్ మాసం సందర్భంగా ఖాజీపేట దర్గా పిఠాధిపతి, హజ్ కమిటీ చైర్మన్ ఖుస్రూ పాషాని వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి డాక్టర్ కడియం కావ్య దంపతులు, స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి గారు కలిసి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రానున్న పార్లమెంట్ ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కడియం కావ్యకి మద్దత్తు ఇవ్వాలని కోరారు.



# మెడలో చెప్పులదండతో లోక్‌సభ అభ్యర్థి వినూత్నప్రచారం

**డెస్క్, నేటిధాత్రి :**
ఎన్నికలు ఎప్పుడు వచ్చినా వివిధ పార్టీలు, అభ్యర్థులకు ఎన్నికల సంఘం కేటాయించే గుర్తులు ఆసక్తి రేపుతుంటాయి. తమకు కేటాయించిన గుర్తులను అభ్యర్థులు ప్రచారంలో వాడుకునే తీరు మరింత ఇంటరెస్టింగ్‌గా ఉంటుంది. 2024 లోక్‌సభ ఎన్నికలు కూడా అందుకు అతీతమేమీ కాదు. ఈ ఎన్నికల్లో కూడా ఓ అభ్యర్థి తనకు ఎన్నికల సంఘం కేటాయించిన గుర్తుతో వినూత్న రీతిలో ప్రచారంలో దూసుకుపోతున్నారు.
ఉత్తరప్రదేశ్‌లోని అలీగఢ్ లోక్‌సభ స్థానం నుంచి పండిట్ కేశవ్ దేవ్ అనే వ్యక్తి స్వతంత్ర్య అభ్యర్థిగా బరిలో దిగారు. ఆయనకు ఎన్నికల సంఘం పాదరక్షల గుర్తును కేటాయించింది. దాంతో ఆయన ఏడు పాదరక్షలు కట్టిన




దండ మెడలో వేసుకుని ప్రచారం నిర్వహిస్తున్నారు. ఓటర్లకు తన గుర్తు బాగా గుర్తుండిపోవాలనే తాను ఈ విధంగా ప్రచారం చేస్తున్నానని పండిట్ కేశవ్ దేవ్ చెబుతున్నారు.
కాగా, 2024 లోక్‌సభ ఎన్నికలు మొత్తం ఏడు విడతల్లో జరగనున్నాయి. అలీగఢ్ నియోజకవర్గానికి రెండో విడతలో భాగంగా ఏప్రిల్ 26న పోలింగ్ నిర్వహిస్తున్నారు. ఏడు విడతల పోలింగ్ ముగిసిన తర్వాత జూన్ 4న ఫలితాలు వెల్లడిచనున్నారు. ఉత్తరప్రదేశ్ అత్యధికంగా 80 లోక్‌సభ స్థానాలున్నాయి. దాంతో యూపీలో లోక్‌సభ ఎన్నికల పోలింగ్ మొత్తం ఏడు విడతల్లో కొనసాగనుంది.

# మానుకోట పార్లమెంట్ ప్రజలందరికీ శ్రీ క్రోధి నామ సంవత్సర ఉగాది శుభాకాంక్షలు



**భద్రాచలం, నేటిధాత్రి :**
భద్రాచలం శ్రీ సీతారామచంద్రస్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసిన మహబూబాబాద్ పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీ పోరిక బలరాం నాయక్. భద్రాచలంలో ముత్యాలమ్మ తల్లి జాతరలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. భద్రాచలం శాసనసభ్యులు తెల్లం వెంకటరావు ని మర్యాదపూర్వకంగా కలిసి ఉగాది శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా బలరాం నాయక్ మాట్లాడుతూఉగాది మన తెలుగువారికి ప్రీతిపాత్రమైన పండుగ వసంతం అడుగుపెడుతూనే ఉగాదిని కుడా మోసుకురావడం విశిష్టదాయకం ఉగాదితోనే మనకు కొత్త సంవత్సరం ప్రారంభమవుతుంది. అందుకే ఉగాది మన తెలుగువారికి తొలి పండుగ అయింది. సంక్రాంతినాటికి పంట చేతికి వస్తే ఉగాదితో వ్యవసాయ పనులు ప్రారంభం అవుతాయి. మన పండుగలన్నీ ప్రకృతితో పెనవేసుకున్నవే కావడం వల్ల అవి అంత శోభాయమానంగా వెల్లివిరుస్తాయి.మహబూబాబాద్ పార్లమెంట్ ప్రజలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు నా పక్షాన ఉగాది శుభాకాంక్షలు రైతులు కార్మికులు వ్యాపార వాణిజ్యవేత్తలు విద్యార్థులు ఉపాధ్యాయులు ఉద్యోగులు నా సోదర సోదరీమణులందరి జీవితాలు శోభాయమానం కావాలని ఆకాంక్షిస్తున్నాను వారికి ఆరోగ్యం-ఆనందంతోపాటు సిరిసంపదలను ఆ భగవంతుడు ప్రసాదించాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు ఆయన తెలిపారు.

# పోగొట్టుకున్న సెల్ ఫోన్‌లను సిఇఐఆర్ పోర్టల్ ద్వారా రికవరీ

## గుండాల ఎస్ఐ రాజశేఖర్

గుండాల (భద్రాద్రికొత్తగూడెం జిల్లా), నేటిధాత్రి: రెండు సెల్ ఫోన్లను పోగొట్టుకొని బాధలో గుండాల పోలీస్ స్టేషన్ నందు బాధితులు ఫిర్యాదు చేయగా బాధితుల యొక్క ఫిర్యాదు మేరకు గుండాల ఎస్సై కిన్నెర రాజశేఖర్ సిఇఐఆర్ పోర్టల్ టెక్నాలజీని ఉపయోగించి మూడు రోజుల వ్యవధిలోనే పోగొట్టుకున్న ఫోన్లను వెతికి పోలీస్ స్టేషన్కు తెప్పించి బాధితులను పిలిపించి ఫోన్లను బాధితులకు అందజేశారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి గుండాల ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న బాధితులకు ఇప్పటివరకు సుమారు 14 ఫోన్లను అప్పగించామని ఇకమీదట ఫోన్ పోగొట్టుకున్న వారు బాధపడాల్సిన



పనిలేదని వెంటనే గుండాల పోలీస్ స్టేషన్కు మరియు సంబంధిత పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసి పోలీసు వారు ప్రవేశపెట్టిన టెక్నాలజీని సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. ఫోన్లను వెతికి పట్టుకొని బాధితులకు అప్పగించటం చాలా సంతోషంగా ఉందని దీనియందు కృషిచేసిన గుండాల పోలీస్ సిబ్బంది వెంకట్, రాంబాబు, మంగీలాల్ ,రాము ,సత్యనారాయణ లను ప్రత్యేకంగా సత్కరించి ఇటువంటి మరెన్నో సేవలు చేస్తూ బాధితులకు అండగా ఉంటూ సేవ చేయాలని సూచించారు. పోగొట్టుకున్న ఫోన్లు దొరకవని నిరాశ పడిన వారు ఫోన్ దొరకడం చాలా ఆనందంగా ఉందని పోలీసుల తీరు పట్ల బాధితులు మరియు ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# లోక్‌సభ ఎన్నికల తొలి దశలో మహిళా అభ్యర్థులు 8శాతమే..

**డెస్క్, నేటిధాత్రి :**
2024 లోక్?సభ ఎన్నికల తొలి విడతలో 102 నియోజకవర్గాలకు ఏప్రిల్ 19న 1,625 మంది అభ్యర్థులు బరిలో ఉన్నారు. వీరిలో కేవలం 134 మంది మాత్రమే మహిళలు ఉండటం గమనార్హం. అంటే.. ఇది 8శాతం మాత్రమే. లోక్?సభ, రాష్ట్రాల అసెంబ్లీల్లో మహిళలకు 33% సీట్లు రిజర్వ్ చేసే మహిళా బిల్లుకు 2023 సెప్టెంబర్?లో ఆమోదం లభించినప్పటికీ.. అది అమల్లోకి వచ్చేంతవరకు క్షేత్రస్థాయిలో పెద్దగా మార్పులు కనిపించే అవకాశం లేదని ఇది స్పష్టం చేస్తోంది.

## మహిళా అభ్యర్థులు తక్కువే..!

2019 లోక్?సభ ఎన్నికల్లో మొత్తం అభ్యర్థుల్లో 9 శాతం (726) మంది మహిళలు ఉన్నారు. వీరిలో కేవలం 78 మంది మాత్రమే 17వ లోక్?సభకు ఎంపికయ్యారు.
ఇక ఇప్పుడు.. తొలి దశలో తక్కువ మంది మహిళా అభ్యర్థులు కనిపిస్తున్నారు. మహిళా అభ్యర్థులను నిలబెట్టడానికి రాజకీయ పార్టీలు తొందరపడటం లేదని భారత ఎన్నికల సంఘం విడుదల చేసిన తాజా గణాంకాల ద్వారా స్పష్టమవుతోంది.
21 రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లో మిజోరం, అండమాన్ నికోబార్ దీవుల్లో వరుసగా 16 శాతం మహిళా అభ్యర్థులు



ఉన్నారు. మరోవైపు, మణిపూర్, నాగాలాండ్, లక్షద్వీప్, ఛత్తీస్గఢ్, త్రిపుర, జమ్ము కాశ్మీర్ సహా ఆరు రాష్ట్రాలు, కేంద్రపాలిత ప్రాంతాల్లోని పార్టీలు ఒక్క మహిళా అభ్యర్థిని నిలబెట్టలేదు.
ఇతర రాష్ట్రాలు / కేంద్రపాలిత ప్రాంతాల్లో.. అరుణాచల్ ప్రదేశ్ 2024 సార్వత్రిక ఎన్నికల్లో ఒక మహిళా అభ్యర్థిని మాత్రమే నిలబెట్టింది. ఇతర రాష్ట్రాల్లో మహిళా అభ్యర్థుల సంఖ్య.. బిహార్ 3, మధ్యప్రదేశ్ 7, మహారాష్ట్ర 7, మేఘాలయ 2, పుదుచ్చేరి 3, రాజస్థాన్ 12, సిక్కిం 1, ఉత్తర ప్రదేశ్ 7, ఉత్తరాఖండ్ 4, పశ్చిమ బెంగాల్ 4.
లోక్?సభ ఎన్నికల మొదటి దశలో తమిళనాడులో అత్యధికంగా 950 మంది అభ్యర్థులు బరిలో నిలిచారు. వీరిలో 76 మంది మహిళలు ఉన్నారని ఈసీ గణాంకాలు చెబుతున్నాయి.

## ఆ అభ్యర్థులపై క్రిమినల్ కేసులు..

ఇదిలా ఉండగా ఏడీఆర్ నివేదిక ప్రకారం.. 2024 లోక్?సభ ఎన్నికల తొలి దశలో బరిలో దిగుతున్న వారిలో 252 మంది.. తమపై క్రిమినల్ కేసులు ఉన్నట్లు ప్రకటించారు. వీరిలో 161 మంది 'తీవ్రమైన' క్రిమినల్ కేసులు ఉన్నట్లు ప్రకటించారు. ఈ లిస్ట్? కేవలం తొలి దశ పోలింగ్?కు సంబంధించినదే కావడం గమనార్హం. మిగిలిన 6 దశల్లో.. క్రిమినల్? కేసులున్న అభ్యర్థుల సంఖ్య ఎలా ఉంటుందో చూడలి.
ఏప్రిల్? 19తో పాటు ఏప్రిల్ 26, మే 7, మే 13, మే 20, మే 25, జూన్ 1 తేదీల్లో లోక్?సభ ఎన్నికలు జరగనున్నాయి. జూన్ 4న ఓట్ల లెక్కింపు ప్రక్రియ ఉంటుంది.

# 106 మంది ప్రభుత్వ సిబ్బందిపై సస్పెన్షన్ వేటు

## సిద్దిపేట కలెక్టర్ పి.వెంకట్రామి రెడ్డి

**సిద్దిపేట, నేటిధాత్రి :** సిద్దిపేట జిల్లా కలెక్టర్ మిక్కిలినేని మను చౌదరి సంచలన నిర్ణయం తీసుకున్నారు. బీఆర్ఎస్ అభ్యర్థి సిద్దిపేట మాజీ కలెక్టర్ పి.వెంకట్రామి రెడ్డి ఏర్పాటు చేసిన సభకు హాజరై, ఎన్నికల కోడ్ ఉల్లంఘించిన 106 మంది ప్రభుత్వ ఉద్యోగులను విధుల నుంచి తక్షణమే సస్పెండ్ చేస్తూ నిర్ణయం తీసుకున్నారు. మార్చి 7వ తేదీ సిద్దిపేట పట్టణంలో ప్రభుత్వ సిబ్బందితో వెంకట్రామిరెడ్డి సభ ఏర్పాటు చేసినట్టు తెలుసుకున్న బీజేపీ నాయకులు, వెంటనే అధికారులకు ఫిర్యాదు చేశారు. బీజేపీ అభ్యర్థి రఘునందన్ రావు సీఈవో వికాస్ రాజ్ కు ఆధారాలలో సహా ఫిర్యాదు చేశారు. ఈ ఘటనపై విచారణ జరపాలని సిద్దిపేట కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి మను చౌదరిని సీఈవో ఆదేశించారు. ఈ సంఘటనపై విచారణ చేసిన కలెక్టర్ 106 మంది ప్రభుత్వ సిబ్బంది ఈ సభలో పాల్గొన్నారని గుర్తించారు. ఆ 106 మందిని వెంటనే విధుల నుంచి సస్పెండ్ చేస్తూ సంచలన నిర్ణయం తీసుకున్నారు.

## సస్పెండ్ అయిన ప్రభుత్వ సిబ్బంది..



సెర్ప్ ఉద్యోగులు 38 మంది(వారిలో ఏపీఎంలు-14, సీసీలు-18, వీవోఏలు-4, సీఓ-1, సీబీ ఆడిటర్స్-1) ఈజీఎస్ ఉద్యోగులు - 68 మంది(వారిలో ఏపీవోలు-4, ఈసీలు -7, టీఏలు-38, సీఓలు-18, ఎఫ్ఏ-1)

# ఈసారి సాధారణ వర్షపాతం



**డెస్క్, నేటిధాత్రి :**
ఇండియాలో భానుడి భగభగలు రోజురోజుకు పెరుగుతున్నాయి. వడగాల్పులతో ప్రజలు ఉక్కిరిబిక్కిరి అయిపోతున్నారు. ఇప్పుడే మొదలైన వేసవి కాలం.. ఎప్పుడు ముగుస్తుందా అని ఆలోచిస్తున్నారు. వీటన్నింటి మధ్య.. ప్రముఖ ప్రైవేట్? వాతావరణ సంస్థ స్కైమెట్?.. కాస్త ఉపశమనాన్ని కలిగించే వార్తను చెప్పింది. ఈ ఏడాది రుతుపవనాల ప్రభావం సాధారణంగా ఉంటుందని వెల్లడించింది.

## రుతుపవనాల ప్రభావం సాధారణం..!

జూన్? నుంచి సెప్టెంబర్? వరకు ఉండే రుతుపవనాలు.. భారత దేశానికి చాలా కీలకం. పైగా.. గతేడాది చాలా ప్రాంతాల్లో తక్కువ వర్షపాతం నమోదైంది. ఇక ఇప్పుడు.. ఈ ఏడాది రుతుపవనాలు సాధారణంగా ఉంటాయన్నది సానుకూల విషయం. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్?లలో వర్షాలు అధికంగా కురుస్తాయని స్కైమెట్? చెప్పింది. కానీ.. బిహార్?, పశ్చిమ్? బెంగాల్?లో మాత్రం లోటు వర్షపాతం నమోదవుతుందని అంచనా వేసింది.
"దక్షిణ, వాయువ్య, ఈశాన్య భారత రాష్ట్రాల్లో వర్షాలు బాగా పడతాయి. మహారాష్ట్ర, మధ్యప్రదేశ్?లో అధిక వర్షపాతం నమోదవుతుంది. కానీ బిహార్?, ఝార?ండ్?, ఒడిశా, పశ్చిమ్? బెంగాల్?లో లోటు వర్షపాతం నమోదవ్వొచ్చు. రుతుపవనాలు పీక్? దశలో ఉన్నా.. ఈ ప్రాంతాల్లో వర్షాలు పెద్దగా పడకపోవచ్చు," అని స్కైమెట్? ఓ ప్రకటనలో తెలిపింది.
ఇక రుతుపవనాల ప్రారంభంలో ఈశాన్య భారతంలో తక్కువ వర్షాలు పడతాయని స్కైమెట్? చెప్పుకొచ్చింది. మొత్తం మీద చూసుకుంటే.. రుతుపవనాల లాంగ్? పీరియడ్? యావరేజ్? (ఎల్?పీఏ) 102శాతంగా ఉంటుందని పేర్కొంది.
"నిన్నటి వరకు ఇబ్బంది పెట్టిన ఎల్? నినో.. లా నినోగా మారుతోంది. లా నినో ఉన్నప్పుడు.. రుతుపవనాల ప్రభావం అధికంగా ఉంటుంది. పైగా.. ఎల్? నినో నుంచి లా నినోకు వాతావరణ మారుతున్నప్పుడు.. బాగా వర్షాలు పడతాయని రికార్డులు కూడా చెబుతున్నాయి. కానీ రుతుపవనాల ప్రారంభంలో మాత్రం పెద్దగా వర్షాలు పడకపోవచ్చు," అని స్కైమెట్? ఎండీ జతిన్? సింగ్? తెలిపారు.
ఇక 2024 రుతుపవనాల ప్రభావంపై భారత వాతావరణశాఖ (ఐఎండీ) ఏం చెబుతుందో వేచి చూడాలి. త్వరలోనే రుతుపవనాలపై ఐఎండీ ఓ ప్రకటన చేసే అవకాశం ఉంది.

## తీవ్ర వడగాల్పులతో ఉక్కిరిబిక్కిరి..

ఇక వేసవి విషయానికొస్తే.. దేశంలోని అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు రోజురోజుకు పెరుగుతున్నాయి. ఒడిశ, పశ్చిమ్? బెంగాల్?లోని గంగా నది తీర ప్రాంతం, ఝార?ండ్?, విదర్భ, ఉత్తర కర్ణాటక, ఆంధ్రప్రదేశ్? తీర ప్రాంతం, యానాం, రాయలసీమ, తెలంగాణలో హీట్?వేవ్? పరిస్థితి పెరుగుతుందని తెలుస్తోంది. రానున్న ఏడు రోజుల పాటు తీర ప్రాంతాలున్న రాష్ట్రాల్లో వడగాల్పులు తీవ్రమవుతాయని ఐఎండీ అంచనా వేసింది. ఈ నేపథ్యంలో.. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికరులు హెచ్చరిస్తున్నారు. అవసరమైతే తప్ప మధ్యాహ్నం వేళల్లో బయటకు రావొద్దని సూచిస్తున్నారు.

# Justice is Required For Poor Cine Workers From Land Grabbers

# Some Producers 'Eye' on Lands of Film Workers

## Reluctant To Leave The Lands




## Revanth Government keep Its 'Eye' On These Irregularities



- Opportunistic leaders causing injustice to Telangana film workers
- Some house sights of Telangana film workers occupied by some film producers.
- 250 house constructions completed
- Government decision to dismantle the row houses
- Film industry elders again enter into field
- Creating obstacles to dismantle works
- Entry of Producers union through backyard
- Crisis has been continuing since 40years
- Producers occupied lands violating the Government G.Os
- Reviewing the situation
- Taking steps to stop the illegal occupations
- Film workers will receive good news soon?



Chief Editor
Katta Raghavendra Rao
9063524196, 9908658888

(Hyderabad, Netidhatri)

They are the elders in film industry. They used to produce films relating to social awareness. Their films reflect the lives of the poor. At the same time they even try to teach lesson to the rulers. They also try to show the way to youth how to remain role model in the society. They produce films in much interesting manner and earn profits in the form of collections. But in the real face of them is totally different in their daily life. The ideals shown in their pictures confined to theatres only but not to follow. Really speaking they never bother about the welfare of the cine workers. Their behaviour against the workers of film industry is totally different. Such elders never hesitate to occupy the lands of their own industry workers who eke out their lives with their insufficient incomes. It is totally different that have shown in their pictures on how to fight against land grabbing in which they themselves indulging such illegal activities. Telling the morals and practicing them are different, both are not same. In order to understand the illegal activities the engage in, let us have a look on 'Chitrapuri colony' workers. Once you hear the problems of those innocent workers then you can clear understand on how these 'elders' are indulging in such immoral activities. Really speaking this matter of difficult solution shall be taken to the Government. With the interference of government their problem may get solved.

### Poisonous circles in colourful field

Film industry looks like much colourful and attracts everybody towards it. Most of them in this industry live in the fantasy of dreams. Their lips always ready to preach morals, which they never follow. It is an illusionary world. Such people never hesitate to play with the lives of those people who are week and can't resist. It is not possible for a single person to produce a film. Only with hero, producer or director film never get produced. Just having sufficient money is not enough to make a picture. Behind the screen involvement and hard work of number of workers involved in successfully completing a film before it exhibited in theatres. So when all the people involved in making a film remain happy, then only the industry can flourish. But it is not happening due to the attitude of some elders of the film industry. When all the people belong to industry at all levels remain in happy, then only the industry is considered as in well to do condition. When we observe the lives of number of cine workers, we can understand that lot of people in this industry have been leading their lives in unhappy circumstances. Hunger and thirst remain always in coexistence with them. The only weakness to appear on screen is making them to work constantly under unfavourable conditions. This weakness of them turned into investment for the producers. Observing the plight of such workers, Government decided to give house sights to elevate them from the grief for some extent which they are experiencing. Some of the cine elders 'eye' fell on these sights and they entered into field to grab them in systematic manner.

### Nobody will come forward

In reality nobody ask anybody to produce a film, but in the name of producers some people begins to play with the lives of the film workers. 'Chitrapuri Colony' remains best example for the illegal attitude of some elders who disguise themselves as producers. Once Congress Government under the leadership of Marri Chennareddy, caused to welcome this film industry to Hyderabad. Marri Chennareddy with his relentless efforts finally succeeded in bringing the Telugu Film Industry from Madras to Hyderabad. Later Kotla Vijayabhaskar Reddy extended full support for the growth of this industry. In those days cine workers didn't get suitable recognition in Madras. Even they won't have any shelters. So then government wanted to show such people some way to eke out their lives. It felt that if they live nearby to the studios they can get some relief. With this intention Government allocated house sights to them along with producers and for the construction of studios. Forty years back this happened but till today cine workers have not received their own sights. Now they have neither sights nor houses. Still sights have not been allocated to them. The present cost of once the land allocated to cine workers now reached to lakhs of rupees. In these circumstances some cine elders entered into field and became successful creating differences among the cine workers. With this 'Chitrapuri woks' remain in halt and still not moved a single step. Exactly some of those began to occupy the cine workers lands. Among them producers are in forefront.

### Chitrapuri colony meant for cine workers

These sites were allocated to workers belong to 24 crafts. Those cine elders entered in these sites gradually built row houses by occupying those sites. Now 250 such cine elders' presence in these sites is the main cause for the problem. In those days land cost was less and allocation of land was not reached concluding point. Now those lands turned like gold and those elders who eyed on them, began their constructions and successfully completed them. Expecting such illegal occupations, then government issued G.Os clearly stating that, there is no place for those who are income tax payers in this land. This is old story. All such G.Os became old but in force. In course of time Telangana State formed and new government came into power. Then the government took some decisions in favour of cine producers and changed G.Os. With this cine elders freely entered in to those lands and began to grab them. Even some BRS leaders also have their homes in these row houses. Now poor cine actors and workers remain on roads without having any shelter.

### Twenty seven thousand workers

At present in the Telugu film industry total one lakh workers belong to 24 crafts have been working to eke out their lives. The sights of such poor people under occupation of powerful cine elders. Suppose if the sites allocated to common people in other areas, nobody will have dare enough to occupy them because of the fear of repulse from the people. Whereas these cine workers remain keep themselves silent because of their dependency on the industry. Even today if the Government took proper action, the workers can get their lands back. The Government involvement only will make justice to them. Lesson shall be taught to those who constructed row houses in the sites of these poor workers. The workers can't raise their voice because of their dependency. The land grabbers of 'Chitrapuri' shall be removed from the illegal occupations.

Scan QR to hear and read this news in our Netidhatri

**Printed, Published & owned by Katta Raghavender Rao,** Printed at S.V. Offset Printers, H.No. 7-1-133/3, Opp.New Bus Stand, Laxmipuram,Hanamkonda, Warangal Urban-506001. Telangana State. & Published from, H.No 7-1-133/3. Opp New Bus Stand, Laxmipuram, Hanamkonda, Warangal Urban-506001. Telangana State.
**Editor : Katta Raghavender Rao, RNI No. AP TEL 2005/15537. E-mail :** netidhatrisv@gmail.com Cell : 9908658888, 8297779999